ANDHRA PATRIKA
Regd NO. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు సోమవారం 9-11-87 సంపుటం : 74 సంచిక : 218 పుటలు : 8 వెల : 90 పైసలు

కోస్తాగాస్‌తో విద్యుదుత్పత్తి : ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు నవంబర్ 8

కృష్ణా గోదావరి బేసిన్ నుంచి లభ్యమయ్యే గ్యాసుమీంచి 75 మెగా వాట్ల విద్యుత్ ఉత్పాదనకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర ఇంధన శాఖామంత్రి శ్రీ వసంతసాఠే, ఎరిశీల్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తెలిపారు.

ఢిల్లీలో ఒకరోజు పర్యటన తర్వాత అదివారం ఉదయం నగరానికి వచ్చిన అనంతరం నివాస గృహంలో ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ కృష్ణా గోదావరి బేసిన్‌లో గ్యాసు అపారంగా లభ్యమవుతున్నదృష్ట్యా ఈ గ్యాసును మూడు దశలలో ద్వారా విద్యుత్ పథకాలకు వర్తింపజేస్తే తీసుకుని మిగుడ విద్యుత్ రాష్ట్రంగా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు

ఓఎన్‌జిసి ఆర్టైన్ ద్వారా 25 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునని ఈ పథకానికి ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయం అందినాటలో ఉన్నదని ఆయన తెలిపారు

రామగుండంలో మూడు కేంద్రాలలో ఒక్కొక్క కేంద్రంలో 210 మెగావాట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తి అవుతున్నదని 560మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి విస్తరించిన 4వ కేంద్రాన్ని 1988 మార్చిలోగా కమీషన్ చేయమని కేంద్రమంత్రి శ్రీ వసంతసాఠేను కోరామని ముఖ్యమంత్రి తెలిపారు.

కర్ణాటకలోని చంద్రాపూర్ నుంచి రామగుండం వరకు కమీషనింగ్ చేయమని అడిగానని ఈ కమీషనింగు పూర్తయితే రామగుండం నుంచి చంద్రాపూర్ వరకు ట్రాన్స్‌మిషన్ సులభంగా ఉంటుందని ఆయన అన్నారు.

మణుగూడు సూపర్ థర్మల్ స్టేషన్ పనిని త్వరగా ప్రారంభించవలసిందిగా శ్రీ సాఠెను కోరామని ఆయనఅన్నారు.

రాష్ట్రానికి రావలసిన విద్యుత్ కేటాయింపులను అవ్వవలసిందిగా కేంద్ర మంత్రిని అడిగినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

12వేల మిలియన్ యూనిట్లకు 9వేల మిలియన్ యూనిట్లు మాత్రమే విద్యుత్ ఉత్పత్తి అవుతున్నదని అందువల్ల 25శాతం లోటు ఏర్పడిందని ఈలోటును భర్తీ చేయవలసిందిగా శ్రీ సాఠెను కోరినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రతి విద్యుత్‌ఉత్పాదక కేంద్రంలో 15శాతం కేటాయింపు కాని విద్యుత్ ఉంటుందని విద్యుత్‌కొరతఉన్న రాష్ట్రాలకు ఈ కేటాయింపుకాని విద్యుత్ నుంచి పరవరా చేస్తారని ఈ 15శాతం నుంచి రాష్ట్రానికి విద్యుత్ పరవర్తా చేయవలసిందిగా తాను కేంద్రమంత్రిని కోరినట్లు శ్రీ రామారావు తెలిపారు.

వ్యవసాయదారులకు విద్యుత్‌ను అతి చౌకగా పరవరాచేసే రాష్ట్రం ఆంధ్ర ప్రదేశేనని విద్యుత్‌ఉత్పత్తి అధికంగా ఉంటే పరిశ్రమల స్థాపనకు అవకాశాలు ఎక్కువగాఉంటాయనితాను శ్రీ సాఠెకు వివరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు

నగరంలో కేన్సర్ ఆసుపత్రి అత్యాధునిక సౌకర్యాలతో ప్రాంతీయ కేన్సర్ సంస్థ స్థాయి పెంచవలసిందిగా తాను కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి శ్రీపి.వి నరసింహారావుతో చర్చలు జరిపానని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ ఆసుపత్రి స్థాయి పెంచితే దక్షిణాది రాష్ట్రాలుకూడా వైద్యసౌకర్యాలను వినియోగించుకుంటాయని ఆయన తెలిపారు.

నిలోఫర్ ఆసుపత్రికి జాతీయస్థాయి కల్పించడానికి స్థాయిని పెంచవలసిందిగా కూడా తాను కేంద్ర మంత్రికివిపరించానని ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు విషయంపై కూడా శ్రీపి.వి.తో చర్చలు జరిపానని ముఖ్యమంత్రి తెలిపారు.

అన్ని రాష్ట్రాలలో ఉన్నత విద్యామండలిని ఏర్పాటు చేయవలసిందిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మార్గదర్శక సూత్రాలు ఇచ్చిందని ఇందుకు సంబంధించిన బిల్లును యు.జి.సి.కి పంపుతానని యు.జి.సి అమోదం పొందిన తరువాత అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రి తెలిపారు.

మండలస్థాయిలో సహకార రంగంలో జూనియర్ కళాశాలను 1100 మండలాలలో ఏర్పాటు విషయం శ్రీ పి.వి తోచర్చలు జరిపానని ఐ.టి.ఐ. లలో కూడిన ఈ జూనియర్ కళాశాలను రాష్ట్రప్రభుత్వం పర్యవేక్షిస్తుందని. 8,9,10 తరగతులలో వృత్తి విద్యా కోర్సులను 360మండలాలలో ప్రవేశపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రీకరణ పందర్భంగా ఢిల్లీ ఏర్పాటుచేసిన ఉత్సవాలలో పాల్గొంటానికి శనివారం తాను ఢిల్లీ వెళ్ళానని ఈ ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా శ్రీ పి. వి. నరసింహారావును తాను ఆహ్వానించానని అయితే ఆయన అస్వస్థులుగా ఉన్నందున రాలేకపోయారని తాను స్వయంగావెళ్ళి ఆయనను పరామర్శించానని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రీకరణ ఉత్సవాలకు తెలుగువారేకాక ఇతర రాష్ట్రాల వారు కూడా హాజరయ్యారని ఆయన తెలిపారు.

తనతోపాటు విద్యామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, పి.వి.తో జరిగిన చర్చల్లో పాల్గొన్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

తిరుపతి నిధుల మళ్ళింపుపై ఉపసంఘం నియమించలేదు

తిరుపతి తిరుమలనిధులను విద్యా వైద్యరంగాలకు వినియోగించాలనే విషయమై మంత్రివర్గం ఉపసంఘం నియమించలేదని ముఖ్యమంత్రి ఖండించారు.

మండలాలలో సహకార రంగంలో నెలకొల్పనున్న జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించవలసిందిగా తాను శ్రీ పి. వి. నరసింహారావును కోరినట్లు ఆయన తెలిపారు.

ఢిల్లీలో ప్రతిపక్ష నాయకులను ఎవ్వరిని కలుసుకోలేదని ముగ్గురు సభ్యుల సంఘం విషయమై తనను అధికారికంగా సమాచారం అందలేదని ఆయన తెలిపారు.

కప్ గెలిచిన ఆస్ట్రేలియా

కలకత్తా, నవంబర్ 8:

నెలరోజులపాటు ఉత్తేజకరంగా కొనసాగిన రిలయన్స్‌కప్ క్రికెట్ టోర్నమెంటులో అంతిమ విజయం సాధించిన ఆస్ట్రేలియాజట్టు కప్‌ను దక్కించుకొన్నది

స్థానిక ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఫైనల్స్ మాచ్‌లో ఆస్ట్రేలియాజట్టు 7పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది.

టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ అలన్‌బోర్డర్ బ్యాటింగ్‌ను ఎన్నుకొన్నాడు. ఆస్ట్రేలియా జట్టు 50ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియన్ ఓపెనర్లు డేవిడ్ బూన్, జెఫ్‌మార్ష్‌లు దాటిగా బ్యాటింగ్ ప్రారంభించి మొదటి వికెట్టుకు 75 పరుగులు జతచేశారు. జెమార్ష్ 24 పరుగులు చేసి అవుటయ్యాడు. మూడవ స్థానంలో వచ్చిన డీన్‌జాన్స్, బూన్‌లో కలిసి రెండవ వికెట్టుకు మరో 76 పరుగులు జతచేశారు.

జోన్స్ 33 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ తరువాత బూన్ 75. మెకడెర్మాట్ 14. బోర్డర్ 31 పరుగులు చేసి అవుటయ్యాడు.

వెలెట్టా 45, స్టీవ్‌వా 5 పరుగులతో అవుట్ కాకుండా నిలిచాడు. ఎక్స్‌ట్రాలు : 26.

విజయం సాధించడానికి 50 ఓవర్లలో 254 పరుగులు చేయవలసిన ఇంగ్లాండ్ జట్టు మొదటి ఓవర్లోనే ఒక వికెట్టు కోల్పోయింది. రాబిన్‌సన్ పరుగు లేమి చేయకుండానే అవుటయ్యాడు.

ఇంగ్లాండ్ జట్టు ఆట మొదటి నుంచీ పరుగుల వేగంలో వెనుకబడిపోయింది.

గ్రాహంగూచ్ 35, బిల్‌అతే 58, గాటింగ్ 41, అలన్‌లాంబ్ 45, డాన్‌టన్ 9, జాన్‌ఎంబురే పది. డీప్రిటాస్ 17పరుగులుచేసి అవుటయ్యాడు. పోస్టర్ 7, స్మాల్ 3 పరుగులతో అవుట్ కాకుండా నిలిచాడు. ఎక్స్‌ట్రాలు: 21.

ఇంగ్లాండ్‌జట్టు 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 246 పరుగులు చేశారు. మెకడెర్మాట్ చేసిన 48వ ఓవర్లో డీప్రిటాస్ రెండు బౌండరీలు, ఒక సిక్సుతో 15పరుగులు చేశారు. డీప్రిటాస్ కేవలం పదిబంతులు ఆడి 17 పరుగులు చేశారు.

మాన్‌ఆఫ్‌దిమాచ్ : బూన్

125బంతులను ఎదుర్కొని ఏడు సౌండరీలతో మొత్తం 75పరుగులు చేసిన ఆస్ట్రేలియన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ డేవిడ్ బూన్‌కు మాన్‌ఆఫ్‌దిమాచ్ అవార్డు లభించింది.

ఫైనల్స్‌లో గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు కప్‌తోపాటు 30వేల డాలర్ల నగదు బహుమతి లభించింది. రెండవ స్థానం పొందిన ఇంగ్లాండు జట్టుకు 15 వేల డాలర్లు మాన్‌ఆఫ్‌దిమాచ్ బూన్‌కు 900డాలర్లు బహుకరించారు.

"ఈ ప్రతిపక్షాలు ఏం చేస్తున్నాయ్ ?"

రాయ్‌పూర్, నవంబర్8:

కాంగ్రెస్ (ఐ)కి జాతీయ ప్రత్యామ్నాయిన్ని రూపొందించటానికి ఎలాంటి తీవ్రకృషి జరగటం లేదని జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ విచారం ప్రకటించాడు

ప్రభుత్వాన్ని మార్చటంలో ప్రతిపక్షాలు యింకేమీ చేయలేకపోయాయి ప్రభుత్వాలు విఫలమైనప్పుడు ప్రజలే వాటిని మార్చారు' అని ఆయన అన్నాడు

ఇక్కడ ''మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన గత మూడేళ్ళలో శ్రీ రాజీవ్ ప్రభుత్వం ఎన్నో తప్పిదాలు చేసిందని, వాటి నుండి తప్పించుకోజాలందని అన్నాడు ప్రతిపక్షాలు కూడమి రూపొంది, ప్రజలు దానికి ఓటు చేసినా, ఆ కూటమి కాంగ్రెస్(ఐ)కి జాతీయ ప్రత్యామ్నాయం కాజాలదని ఆయన స్పష్టం చేశారు

ప్రభుత్వం మార్పు, జాతీయ ప్రత్యామ్నాయ రూపకల్పన రెండూ విభిన్న విషయాలని, ప్రభుత్వాన్ని మార్చటం సులభం కాగా జాతీయ ప్రత్యామ్నాయ రూపకల్పన కష్టతరమైనదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

కేవలం రాజకీయ పక్షాలతో జాతీయ ప్రత్యామ్నాయం రూపొందజాలదని ఆయన అన్నారు.

మహాత్మాగాంధీ, జయప్రకాశ్ నారాయణ్ నడచినదారిలో 'రాష్ట్రశక్తి' ని సమీకరించడానికి పత్రికలవారిలో సహకారాలందరూ రాజకీయ పక్షాలతో చేతులు కలపాలని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. అప్పుడు మాత్రమే జాతీయ ప్రత్యామ్నాయం రూపొందుతుందని ఆయన అన్నారు.

ఆకలి, మంచినీటి కొరత, దారిద్ర్యం, వెనకబడినతనం, అసమానతలు, మైనారిటీలు, హరిజన, గిరిజన సమస్యలపై జాతీయ ప్రత్యామ్నాయం నిర్మాణాత్మక దోరణిని అవలంబించాలని, అలాటి నిర్మాణాత్మక విధానాలు, కార్యక్రమాల ఆధారంగానే ప్రత్యామ్నాయం సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

ప్రత్యామ్నాయ రహితంగా ప్రభుత్వాన్ని మార్చితే అది మరో మార్పిడి అవుతుందే కానీ జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయం కాజాలదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

నూనెగింజల ఉత్పత్తికి ప్రాధాన్యం : రాజీవ్

లాహూర్, నవంబర్ 8 :

దేశం స్వావలంబన సాధించటానికిగాను నూనెగింజల ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రధాని శ్రీ రాజీవ్ రైతులకు విజ్ఞప్తి చేశాడు.

మహారాష్ట్ర రాష్ట్రసహకార బాంక్ శతాబ్దోత్సవం అదివీ ఉత్సవాల సందర్భంగా రైతుల ర్యాలీలో ఆయన ప్రసంగించాడు.

నూనెగింజల ఉత్పత్తి పెరుగుదలకు అవసరమైన సాంకేతిక, యితర సహకారాలను ప్రభుత్వం పూర్తిగా అందిస్తుందని ఆయన హామీయిచ్చారు.

ఆహారధాన్యాలను, యితర నిత్యావసర వస్తువులను దిగుమతిచేసుకునే విధానం కొత్తది కాదని ఆయన అన్నారు. స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాలను వదులుకోకుండా ఆహారధాన్యాలు, నిత్యావసరవస్తువుల కొరత సమయంలో వాటిని దిగుమతి చేసుకునే విధానం దివంగత ప్రధాని శ్రీమతి ఇందిర పాలన నుండీ వున్నదేనని ఆయన అన్నాడు.

దేశంలో అనేక ప్రాంతాలలో నిరక్షరత కడుపు నింపివస్తున్నా ఒక్క 'ఆకలి చావు' గూడా లేదని ప్రధాని అన్నాడు.

రైతులు యీ పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొన్నారని, ఆహారదాన్యాల నిల్వల్లో పస్తులను మాన్పగలిగామని ఆయన చెప్పాడు.

బాంక్‌చైర్మన్ శ్రీ శామ్‌రావ్ కడమ్ బాంకు స్థాపించి 75ఏళ్ళు గడచిన సందర్భంగా రు. 75 లక్షల చెక్కును ప్రధానికి బహూకరించాడు.

శ్రీలంక ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ ఆయన శ్రీలంక తమిళులహింసాకాండ వ్యాప్తిలో పాకిస్తాన్, ఇజ్రాయేల్, బ్రిటన్, చివరకు దక్షిణాఫ్రికా శక్తుల స్వార్థప్రయోజనాల పాత్రకూడా వుందని విమర్శించాడు.

ధారవీకే కాకుండా దక్షిణాసియా మొత్తానికి భద్రత కల్పించటానికే శ్రీలంక- భారత్ ఒప్పందం కుదిరిందని, దానిని పూర్తిగా అమలు చేయగలమనే విశ్వాసం తమకు వుందని ప్రధాని శ్రీ రాజీవ్ అన్నాడు.

ఒప్పందం కుదుర్చుకోవటానికి ముందు తాము ఎల్.టి.టి.ఇతో సహా తమిళ తీవ్రవాదవర్గాలతో చర్చించామని ఆయన శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనేతో శనివారం నాడు తాను జరిపిన చర్చలను ప్రస్తావిస్తూ ఒప్పందం అమలువల్ల రెండుదేశాలూ అభివృద్ధితో పున్నాయని ఆయన అన్నాడు. ఈ కృషిలో ప్రస్తుతం కొన్ని ఆటంకాలు ఎదురవుతున్న పూర్తిగా ఈ ఒప్పందాన్ని అమలు చేయగలగామనే విశ్వాసం తనకువుందని ఆయన అన్నాడు.

సహకార బాంకులపై అదనపు పన్నుల వినియోగంలో రిజర్వుబాంకు విధించిన నిబంధనలను తొలగించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ కోరాడు. ఈ బాంకుకు రు. 12వేల కోట్లడిపాజిట్లు వున్నాయని, రిజర్వుబాంకు నిబంధనలను తొలగిస్తే ఆ విధంగా ఉత్పాదక, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవచ్చునని శ్రీ చవాన్ అన్నాడు.

సహకార చక్కెర కర్మాగారాల వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని ప్రస్తుతం వున్న 25వేల టన్నులు నుండి 12 వేల టన్నులకు తగ్గిస్తే మరిన్ని సహకార చక్కెర కర్మాగారాల స్థాపనకు వీలవుతుందని కూడా ఆయన అన్నాడు.

ప్రశాంతంగా పోలింగ్ పూర్తయింది

చండీఘర్, నవంబర్8:

హర్యానాలోని మూడు లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలలో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయింది. 65శాతం జట్లు పోలయ్యాయి.

స్టార్‌వార్స్‌కుతగిన జవాబువుంది

బుడాపెస్ట్, యుగోస్లావియా, నవంబర్8:

అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ తలపెట్టిన 'స్టార్‌వార్స్'కు తమవద్ద పటిష్టమైన సమాధానం వుందని రష్యా నేత శ్రీ గోర్బచేవ్‌కు అధ్యక్షుడు విరాయుధీకరణపై ప్రకటన పరిహాదాడుతైన శ్రీ యెగ్నెని వెలికోవ్ తెలిపాడు.

అమెరికా 'స్టార్‌వార్స్' మూలి రష్యా భీతిల్లుతోందని పాశ్చాత్య దేశాలు అనటం కేవలం ప్రచారం మాత్రమేనని ఆయన ''పైప్రెస్కో'' పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో అన్నాడు.

స్టార్‌వార్స్‌ను అమెరికా వాస్తవంగా రూపొందించే దాకా రష్యా తన ''రక్షణ పద్ధతుల్ని'' రూపొందించబోదని ఆయన చెప్పాడు.

'అమెరికా స్టార్‌వార్స్‌కు సమాధానంగా రష్యాకు సమర్థవంతమైన స్వంత విధానం వుంది. అమెరికా, దాని మిత్రదేశాలకు యిది బాగా తెలుసు'' అని ఆయన అన్నాడు.

అయితే నిరాయుధీకరణ విషయంగా గత పదేళ్ళలో అమెరికా, రష్యా పరిందాలు బాగా మెరుగుపడినందున స్టార్‌వార్స్ ఆలోచన వాస్తవరూపం దరించబోదని తాము భావిస్తున్నామని ఆయన చెప్పాడు.

రక్షణైనికపారిశ్రామికప్రయోజనాలు యీ పథకం వల్ల నెరవేరుతాయనేఉద్దేశంతోనే పాశ్చాత్యదేశాలు దీనికి మద్దతు యిస్తున్నాయని ఆయన అన్నాడు. కానీ రష్యా, అమెరికాలు నిరాయుధీకరణ విషయం చర్చిస్తున్నాయని గుర్తించాలని ఆయన అన్నాడు.

''ఒకరి మండి మరొకరు రక్షించుకోవటంలో శాంతిలేదు. పరస్పర ప్రయోజనాల పాదాలోనే శాంతి యిమిడివుంది'' అని శ్రీ వెలికోవ్ చెప్పాడు.

భళారే చిత్రం! రూపాయి జీతంతో-55 లక్షల ఆస్తి ఎలా వచ్చింది?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 8

ప్రపంచంలోనే అతిపెద్ద కామెడీ నటుడని చెప్పుకొనే ముఖ్యమంత్రి శ్రీఎన్టీరామారావు తాను అధికారంలోకి వచ్చిన తర్వాత సంపాదించిన ఆస్తులపై స్వతంత్రంగా, నిజాయితీగా ప్రజల చేత దర్యాప్తు చేయించుకోవాలని స్వతంత్ర ప్రతిపత్తిగల దర్యాప్తు సంస్థను ఇందుకు వినియోగించాలని కేంద్ర రాజ్యాంగ శాఖ మంత్రి శ్రీపి శివశంకర్ డిమాండ్ చేశారు.

''నా ఆస్తులపై కూడ దర్యాప్తు చేసుకోవచ్చుకదా. ఎవరు ఆస్తులు సేకరించారో అవి నిజాయితీగా సంపాదించినవేనా? అనేదానికి ఆధారాలేమిటి? అనేదానికి ఆధారాలేమిటి? అర్థమైపోతుంది'' అని శ్రీ శివశంకర్ సవాల్ చేశారు.

ఆదివారంనాడుగాంధీభవన్‌లో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం సదస్సులో ప్రసంగిస్తూ కేంద్రమంత్రిపై విరుచుకుపడ్డారు.

1983 నుంచి రూపాయి జీతంగా తీసుకుంటున్న వ్యక్తి ఒకేసారి రు. 55 లక్షలు బాలంటం డిస్పోజల్‌స్కీమ్ ఎలా ప్రకటించాడాయన? చెప్పేదానికీ, చేసే దానికి ఎలాటి పొంతనా లేకుండా పోతోంది. రేపోమాపుపదవీకాలం రు 55లక్షల ఆస్తులనే ప్రకటించేయవచ్చు'' అని ఆయన వ్యాఖ్యానించారు.

''నా ఆస్తుల వివరాల గూర్చి ప్రతి సంవత్సరం నేను ప్రధానమంత్రికి తెలియ చేస్తూ వుంటాను'' అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నాడు.

''ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలయిన కేసును సమసిపోయేలాచేయటానికి కొందరు తె.దే పార్టీ పెద్దలు రాష్ట్రపతిపై వత్తిడి తీసుకొచ్చినట్లు తెలిసింది. ఇలా చేయటం పనికాదు'' అని శ్రీ శివశంకర్ వ్యాఖ్యానించారు.

గుంటూరులో చిత్తశుద్ధి కోల్పోయి, స్వాధికారత్వం లోటు చేసుకోవటం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వోడిపోయిందనీ, ఇక ముందయినా, నిజాయితీతో ప్రజాసేవ చేయటం అలవర్చుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ కార్యకర్తలపైన వున్నదనీఆయన అన్నారు.

''ప్రధాని శ్రీ రాజీవ్‌లో ఒకే ఒక దుర్గుణం వుంది. అది బెంటిల్మాన్ లాగా వ్యవహరించటం, అలా వుండాలా, నిజాయితీగా వ్యవహరించటం వోర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శించాయి. అది దురదృష్టకరం'' అని కేంద్రమంత్రి ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు.

తీర్మానాలు

''ప్రపంచమంతా అసహ్యించుకున్న నాజీ ఫాసిస్టు హిట్లర్ అవతారమే ఎన్.టి.ఆర్ హిట్లర్ వలెనే ఆయన నియంత. హిట్లర్‌లాగే ఆయన పవర్‌హౌస్ దళాలను నిర్మిస్తున్నాడు హిట్లర్ పక్కీలోనే ఆయన ప్రజలను అణచుకొనే అమలుకాని పనిదాలు ఇస్తున్నాడు. హిట్లర్ కిస్సుడు గోబెల్స్‌పద్ధతిలోనే ఆయన సమాచారశాఖ ప్రచారం కావసాగిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం విమర్శించింది.

ఆదివారంనాడు గాంధీభవన్‌లో జరిగిన ఫోరమ్ సదస్సులో మాజీమంత్రి శ్రీ ఏ. మదన్‌మోహన్ ప్రతిపాదించిన రాష్ట్ర రాజకీయ, ఆర్థిక పరిస్థితుల తీర్మానంలో పైవిధంగా పేర్కొనటం జ్యగింది. ''రేపు వచ్చేకాక్కాం పని అంతా ఎన్టీఆర్ అవతారపురుషుడిని, ఆయన ప్రధానమంత్రి అయినప్పుడే ఈ దేశం స్వర్గంగా మారుతుందని ప్రచారం చేయటం'' అని ఆ తీర్మానంలో వ్యాఖ్యానించారు.

నాలుగేళ్ళ తెలుగుదేశంపార్టీ పాలన నలభై ఏళ్ళ కాంగ్రెస్ పాలన సాధించిన అభివృద్ధినంతా నాశనం చేసిందని తీర్మానంలో పేర్కొన్నారు. తీర్మాన పాఠంలోని విమర్శనాస్త్రాలు కొన్ని ఈ విధంగా వున్నాయి—

''తెలుగుదేశంపార్టీఅధినేత నటుడు. ఆయన నటనకు దర్శకత్వం వహిస్తున్నది అమెరికా గూఢచారి సంస్థ సి.ఐ.ఎ. అమెరికా ప్రభుత్వం ఆయన్ని రెండుసార్లు ఆ దేశానికిఆహ్వానించింది. ఆయన వెళ్ళి వచ్చారు కూడ. ఆపరాయి దేశంలో మన దేశాన్ని ఎంతో కించపడుస్తూ ఆయన మాట్లాడాడు. మన దేశంలోని పడకగదులంకన్నా అపేరిలోని రోడ్లే శుభ్రంగా వున్నాయని ఆయనఅన్నారు. ఇదే ఆయన దేశభక్తి'' అని ఆతీర్మానంలో వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తూ ఆరోపించారు.

''తె.దే పార్టీకి చరిత్రలేదు. ఆ పార్టీ నాయకునికి మన దేశచరిత్ర తెలియదు. జీవితమంతా ధనార్జనే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తి రాజకీయాలు కూడ ధనార్జన కోసమేనన్న దృఢాభిప్రాయం వుండటంలో ఆశ్చర్యం లేదు. అందుకే ముఖ్యమంత్రి పదవి కూడ ఒక కొత్త వేషమని సినిమాల వేషగాడు భావించాడు. ఇప్పుడు తె.దే. పార్టీని ఆయన అందుకే ఉపయోగించుకుంటున్నాడు.

పార్టీ-ప్రభుత్వం ఒకే-కుటుంబ జేబు సంస్థలు

''తె.దే. పార్టీ-తె.దే. ప్రభుత్వం ఒకే కుటుంబం జేబు సంస్థలుగా తయారయినాయి. ప్రజాస్వామ్యం నేలమట్టమయింది. రాజ్యాంగ భద్రతలు కడవయినాయి. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసింది. రాజకీయంగా నవ్వులపాలయింది. ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో పేరుకొని పోతున్న అవినీతికి వ్యతిరేకంగా, పెచ్చరిల్లుతున్న దమన నీతికి వ్యతిరేకంగా ప్రజలు అందోళనలు జరుపుతున్నారు. ఇప్పుడు తె.దే. పార్టికి మిత్రపక్షాలుగా వున్న సి. పి. ఐ, బి. జె. పి. జనతా పార్టీలేకాక ఇప్పటికి మిత్రపక్షంగానే వున్న సి.పి.ఎం, కూడ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ప్రతిఘటిస్తూనే వున్నాయి. అనేక ప్రభుత్వ నిర్ణయాలను చెల్లవని వ్యాయస్థానాలు ప్రకటిస్తున్నాయి. ప్రభుత్వాధినేతలు దుర్బుద్ధితో, స్వార్థబుద్ధితో వ్యవహరిస్తున్నాయని తీర్పులు చెబుతున్నాయి.

ఈ పరిస్థితియను జాగ్రత్తగా పరిశీలిస్తే తె.దే. పార్టీ ఒక పెద్ద కుట్ర ఫలితమని స్పష్టమవుతోంది. ఈ పార్టీ జన్మదాతలు కొన్ని విదేశీశక్తులని విదితమవుతున్నది. దేశాన్ని విచ్ఛిన్నంచేసే కృషిలో భాగంగానే ఈ పార్టీ స్థాపన జరిగింది. దీనికి సాక్ష్యాధారాలు దొరుకుతున్నాయి.

అమెరికా గూఢచారి సంస్థ సి. ఐ. ఎ.కు కొంతకాలం అధిపత్యం వహించిన శ్రీమతి కిర్క్‌పేట్రిక్స్ రహస్య నివేదికలోని పుస్తకం ప్రకారమే తె.దే. పార్టీ అవిర్భవించిందనటానికి నిదర్శనాలు వున్నాయి.''

తె.దే. పార్టీ పాలనలో అభివృద్ధి అగిపోయిందనీ, అన్ని విధాలైన అరాచకాలు జరుగుతున్నాయని ఈ తీర్మానంలో పేర్కొంటూ ''ప్రజలను ఈ దుస్థితిలో ఆదుకోవల్సిన పార్టీ కాంగ్రెస్ వొక్కటే'' అని చెప్పారు.

శీలం శంకించి భార్య దారుణ హత్య

గుంటూరు, నవంబరు 8 : గుంటూరు గుజ్జనగూళ్ళ ప్రాంతంలో శనివారంనాడు వాడుకామున కట్టుకొన్న భార్యను 9 కత్తిపోట్లతో దారుణంగా హత్యచేసిన ప్రబుద్ధుని దరదంతం తెలిసింది.

పోలీసుల కథనం ప్రకారం కాపా అడ్డున్ తవదార్య శివపార్వతి (27) శీలాన్ని శంకించి దారుణంగా హత్య చేశాడు.

వదినంతర్వర్ణరాంకితం పెళ్ళయిన ఈ దంపతులకు ఇద్దరికి నాలుగైదేళ్ళుగా సంబంధాలు లేవు. అడ్డున్ పరాయి స్త్రీతో సంబంధం పెట్టుకొని తండ్రి నుండి వచ్చిన ఆస్తినంతా ఊడ్చిపెట్టుకొని తల్లి తండ్రులకు దూరంగా వుంటూ వ్యభిచార వ్యాపారంచేస్తూ జీవిస్తున్నాడని పోలీసులు తెలిపారు.

భార్య తరచుగా వచ్చిన గోరంట్ల గ్రామం నుండి వచ్చిన ఆస్తిని కూడా అమ్మటానికి ప్రయత్నించాడు. అతని భార్య శివపార్వతి మామగారింటికి వచ్చగ్రదలో ఇల్లు అద్దెకుతీసుకొని పిల్లలతో కాపురం చేస్తూవుంది.

నలగుడు వెళ్లెంద్రికి వెళ్ళిన భావలనివున్నందున వుట్టింటికి వెళ్లలేదు.

వారాలు పడుచునిలో తుమె ఇటీవల ఆ స్త్రీ పరాయి సంబంధం పెట్టుకొందని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఈ కారణం చేతనే నేటి తెల్లవారుజామున అడ్డున్ అమె ఇంట్లోకి ప్రవేశించి 9 కత్తిపోట్లు వేసి పెద్దగాయాలతో కొట్టి దారుణంగా హత్య చేశాడని పోలీసులు తెలిపారు.

7 సంవత్సరాల నుండని పసిపిల్లలు అడ్డువచ్చారని, వారిలో ఒకరు కొద్దిదూరములోవున్న అడ్డున్ తల్లిదండ్రులను నిద్ర లేపి తీసుకొని వచ్చారని పోలీసులు తెలిపారు.

ఆ మొత్తక్కడికి తక్కడేమరణించింది. అడ్డున్ పరారీలో వున్నాడు. టవున్ డి. ఎస్.ఐ. శంకర రాధాకృష్ణమూర్తి పర్యవేక్షణలో సి.ఐ. చక్రపాణిఆధ్వర్యంలో పట్టాభిపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

రాజంపేటలో "వీణా" ఫాక్టరీ

రాజంపేట, నవంబరు 8 :

ఎర్రచందనం అధికంగా లభ్యమయ్యే రాజంపేట డివిజను కేంద్రంలో వీణల ఫాక్టరీ స్థాపించాలని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గతంలో రాజంపేటలో వీణ ఫ్యాక్టరీ స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించి ప్రస్తుతం ఫ్యాక్టరీని హైదరాబాదులో నెలకొల్పారని యోచిస్తున్నట్లు తెలిసింది పరిశ్రమకంగా వెనుకబడిన రాజంపేటలో ఈ ఫాక్టరీ నెలకొల్పడం వల్ల ఎర్ర చందనం కంటవరాణ ఖర్చు అదా అవుతుందని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ అర్బన్ డెవలెప్మెంట్ అథారిటి

పైగా ప్యాలస్, పోలీస్ లైన్స్, సికిందరాబాద్.

చిట్ టెండర్ నోటిసు

నం. HUDA/DEV/GL.U/13/87-88 తేది : 21.10.87

ఈ క్రింద తెలిపిన పనులను ఎల్.యస్. కాంట్రాక్టు పరమ మీద చేయుటకుగాను యిటువంటి స్వధావం మరియు స్థాయిగల పనులను చేయుటలో తగిన అనుభవం గల్గి. ఏ.పి. స్టేట్ (అర్ & బి) & ఏ. పి. మరియు హుడాలో తగిన తరగతిలో రిజిస్టరైన కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన టెండర్లు 27-11-87 నాడు మ. 3 గంట వరకు యీ క్రింది పనుల దాటునిచే యీ కార్యాలయంలో అందుకోబడి. అదే రోజు మ. 3-30 గంటలకు హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరవబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	పనిమొత్తం విలువ	ఇ.మ్.డి. వస్తు రూపకం	టెండరు దాఖ్యా మెంట్లు అమ్మే కాలం (తిరిగి యివ్వబడదు)	టెండరు పెట్టుటకు అర్హత గల కాంట్రాక్టర్లు
1)	రామచంద్రాపురం రింగ్ రోడ్ వద్ద మెయిన్‌ను కలపుటకు గాను ఏ.పి. ప్రైజర్ పైపులు సర్పాటు చేయుట పరియు పేయుట. దశ-III	3,20,000/-	4,800/-	106/-	3 నెలల
2)	మియాపూరు వద్ద సెక్టర్-II నుండి టవర్ హెడ్ ట్యాంక్ వరకు పంపింగు నిమిత్తం ఏ. పి. ప్రైజర్ పైపులు సర్పాటు చేసి పేయుట. దశ-II	4,20,000/-	3,300/-	106/-	-తిరా-
3)	మహేష్ మహల్ కాంప్లెక్స్ వద్ద ఆర్.పి. పి.వోపర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణంలో మిగిలిన పని.	1,30,000/-	5,000/-	106/-	-తిరా-

1) టెండరు దాఖ్యామెంట్ల పరతరా నిమిత్తం పంపే దరఖాస్తులలో పాటు టెండరు షెడ్యూళ్ల ఖరీదు క్రింద 'సైన్ చేయుచెక్ హుడా' వారి పేర్న ఏదేని షెడ్యూల్డు బ్యాంకుపై తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టును జతపరచి అంతకు ముందుగా చీఫ్ ఇంజనీర్, హుడా వారి చిరునామాకు చేరు విధంగా పంపవలెను.

2) చీఫ్ ఇంజనీర్, హుడా వారి కార్యాలయంలో 23-11-87 నుండి టెండరు దాఖ్యామెంట్ల అమ్మకంపకు లభించును. టెండరు షెడ్యూళ్ల పోస్టు ద్వారా పంపబడవు.

3) పనికి ఎడుదగా చూపినది కాకుండా యితరమైన రిజిస్ట్రేషన్ కలిగి వున్న కాంట్రాక్టర్లు టెండరు పెట్టుటకు అర్హులుకాదు.

4) టెండరు దాఖ్యామెంట్ల కొరకు ఒక సారి దరఖాస్తు అందుకోబడిన తర్వాత సదరు దరఖాస్తు స్వీకరించబడినను లేదా తిరస్కరించబడినను ఎట్టి పరిస్థితులయందుమా టెండరు దాఖ్యామెంట్ల ఖరీదు తిరిగి యివ్వబడదు.

5) దరఖాస్తు నిమ్మును సైన్ చేయుచెక్, హుడా వారి పేర్న ఏదేని షెడ్యూల్డు బ్యాంకుపై తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టును టెండరుతోపాటు పంపవలెను.

6) టెండరు దాఖ్యామెంట్ల కొరకు పంపుకొనే దరఖాస్తుతోపాటు యీ క్రింది సమాచారమును కూడా పంపవలెను.

i) ఏ. పి. ప్రభుత్వానికి చెందిన ఆర్ అండ్ బి. బి. & పి. డి. మరియు హుడాకు చెందిన తగిన తరగతిలో కాంట్రాక్టరుగా నమోదై వట్లు ట్రూకాపీ.

ii) గుర్తింపిత ఇంజనీరుచే పనులకు పంపబడిన సర్టిఫై చేయబడిన గత మూడేండ్లలో నిర్వహించబడిన పనుల జాబితా

7) ఏ కారణం తెలియజేయనవసరం లేకుండా ఏదేని లేదా అన్ని టెండర్లను తిరస్కరించే అధికారం చీఫ్ ఇంజనీరు వారికి గలదు.

చీఫ్ ఇంజనీరు.
హుడా

తెలుగు సమాచారం : HW/143-139/87

గాయపడినవారిలో 5గురు విజయవాడ ప్రయాణికులు

విజయవాడ, నవంబరు 7 : నాగపూర్ సమీపాన జరిగిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో గాయపడినవారిలో ఐదుగురు విజయవాడకు చెందినవారుపున్నట్లు సెంట్రల్ రైల్వేఅధికారులు ఇక్కడ ఆకాశవాణికి వర్తమానం పంపారు.

శ్రీమతి వై. ఎస్. సుకుమారి (ప్రసాద్ భార్య) (30), శ్రీమతి యార్లగడ్డ(బసవపూర్ణ భార్య)(35). వై. జి. ఆర్. కె. ప్రసాద్ (40). సి. జి. నారాయణ (30). శ్రీమతి దుర్గాబాయి నారాయణ (22).

వీరు నాగపూర్‌లోని ఇందిరాగాంధి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఆ వర్తమానం తెలుపుతోంది.

గాయపడినవారు : శ్రీమతి యార్లగడ్డ (34) విజయవాడ. శ్రీమతి జీరాలమ్మ (మద్రాసు). కె. సుగావనం(మద్రాసు) శ్రీమతి యం. దేవీరాణి. ఆంధ్రకాలం నారాయణబాబు కనయ్యలాల్,వై.జి.ఆర్ జి. ప్రసాదు (విజయవాడ), వి. ఎస్. చంద్రలేఖ,శ్రీమతిసువ్వంచర్‌కాలే,కె.వి. నారాయణవిజయవాడ,శ్రీమతిమనకేదేవి, శ్రీమతి సురాజీ(విజయవాడ) శ్రీమతి దుర్గాజీ నారాయణ్ (విజయవాడ) ఆర్. యం.రావు వెంకటేశన్ ఇస్మాయిల్ సురేంద్రబెనర్జి. (రాజమండ్రి) మనోహని, నారాయణరావు (విజయవాడ) ప్రసాదరావు (విజయవాడ) హెచ్ బి. రేక, ఎస్.కె. అగర్వాల్, శ్రీమతి సురేంద్ర కౌర్

ఉపేంద్ర క్షేమం :

ఇదే రైలులో ప్రయాణిస్తున్న తెలుగుదేశం పార్లమెంటు పార్టీ నాయకుడు శ్రీ వి. ఉపేంద్ర, నాగపూర్ పార్లమెంటు సభ్యుడు శ్రీనివ్వారీలాల్ షరోహాత్ ప్రయాణం చేస్తున్నారు. అయితే వారికి ఎలాంటి హాని జరగలేదు. ప్రమాదం జరిగిన వెంటనే శ్రీ పురోహిత్ ఆ విషయాన్ని నాగపూర్ డివిజనల్ రైల్వే హెడ్‌క్వార్టర్సుకు తెలిపాడు. ఒక సహాయక రైలును పంపవలసిందిగా ఆయన కోరగా రైల్వే అధికారులు కొంతమంది వైద్యులు, ఆహారం, మొదలైన వాటితో ఒక ప్రత్యేక రిలీఫ్ రైలును ప్రమాద స్థలానికి పంపారు.

ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. 40 మంది గాయపడ్డారు. మరణించినవ్యాని మద్రాసుకు చెందిన రవీంద్రన్, హనుమంతా చారిగా గుర్తించారు. గాయపడ్డవారిని నాగపూర్ ఆస్పత్రికి తరలించారు. వీరిలో విజయవాడకు చెందిన వారు ఐదుగురు ఉన్నారు. గాయపడ్డవారిలో ఎనిమిది మంది పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

ప్రమాదం జరిగిన వార్త అందిన వెంటనే మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ విజయసింగ్ ప్రమాదస్థలానికి చేరుకున్నారు. ఆయన తో పాటు ప్రధాన వైద్యాధికారి, రైల్వే భద్రతా కమీషనర్, ప్రధాన మెకానికల్ ఇంజనీరు, మరికొంతమంది సీనియర్ అధికారులు కూడా వెళ్ళారు.

నాగపూర్-అజ్నా సెక్షన్‌లో ఒకటే రైలుట్రాకు ఉండటం వలన తక్కువ దూరం రైళ్ళను దారి మళ్ళించి వాటిని రద్దు చేశారు. ఎక్కువ దూరం వెళ్ళే రైళ్ళను వార్ధా, భుసావల్, ఖాట్రీల మీదుగా మళ్ళించారు. అదివారం నడిచే తమిళనాడు ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్, కొచ్చిన్, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్, కర్నాటక ఎక్స్‌ప్రెస్ మళ్ళించినదారిలోనడుస్తాయి. మహానది ఎక్స్‌ప్రెస్,దక్షిణ్ ఎక్స్‌ప్రెస్, కేరళ ఎక్స్‌ప్రెస్‌లను కూడా దారి మళ్ళించారు.

రెండవ ప్రమాదం :

తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురికావడం ఇది రెండవ సారి. నాలుగేళ్ళ క్రితం కాజీపేట-అలహాబాద్ ఎక్స్‌ప్రెస్ తమిళనాడుఎక్స్‌ప్రెస్‌కు చెందిన నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి.

గాయపడ్డవారి గురించి తెలియజేయడానికి మద్రాస్‌లో ఒక ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేశారు.

చర్చలు-ఒప్పందం అమలు పట్లు రాజీవ్ జయవర్ధనే సంతృప్తి

న్యూఢిల్లీ, నవంబరు 8 : శ్రీలంక ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో తమిళుల మెజారిటీకి ఏర్పడవలసిన పరిపాలనా మండలికి రాజ్యాంగ అధికారాలు దత్తం చేసే వివాదగ్రస్తమయిన సమస్యపై చర్చలలో ప్రతిష్టంభన నెలకొనడంతో భారత్ శ్రీలంకలు నేటిరాత్రి కృతకృత్యులయినాయి.

రోజు అంతా విస్తృతంగా చర్చలుజరిపి అధ్యక్షులు శ్రీ జయవర్ధనే, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఈ సమస్యపై తమ చర్చల వల్లసంతృప్తిని వ్యక్తపరచారు. భారత-శ్రీలంక కాంతిఒప్పందంఅమలు ప్రగతి పట్లకూడా వారు సంతృప్తిప్రకటించారు.

అధికారాలసంక్రమింపచేసే సమస్య విషయంపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ హామీఇచ్చారుతూ కొన్నిసమస్యలు పరిష్కారమైనాయి యింకా కొన్ని పరిశీలిస్తారని అన్నారు.

శ్రీ జయవర్ధనేకు విందుకు చెప్పడానికి విమానాశ్రయంకు వెళ్ళినపుడు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ పత్రికా విలేకరులతో మాట్లాడారు.

రాష్ట్ర స్వయంప్రతిపత్తికి సంబంధించినంతవరకు పార్లమెంటుముందుకొస్తానా తమిళ ప్రతినిధుల ఆమోదంను తదుపరి రూపలో పరిశీలిస్తామని శ్రీ జయవర్ధనే వాగ్దానం చేశారు.

తమిళనాడు ప్రభుత్వంవల్ల నిరాశగా విమర్శించే తన వైఖరిని శ్రీలంక నాయకుడు కొంత సడ్డుపనికొంత మృదువుగా ఉన్నాడు. శ్రీ ప్రభాకరన్ వల్ల కొంత సామరస్యవైఖరిని ప్రదర్శించాడు.

ఒప్పందంకు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం.జి. రామచంద్రన్ కట్టుబడి ఉన్నారని శ్రీ గాంధీ ద్వారా విని తాను సంతోషించానని శ్రీ జయవర్ధనే అన్నారు.

బొంబాయి, నవంబరు 8 : ఇక్కడి మున్సిపల్ కె. ఇ. ఎమ్. ఆస్పత్రిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి 12గంటలలోపు ముగ్గురు నాలికశిశువులు జన్మించారు.

ఈపిల్లలను శస్త్రచికిత్స చేసి తీశారు. పిల్లలు క్షేమంగా ఉన్నారు. గత ఆగస్టు నెలనుండి ఇప్పటిదాకా పుట్టిన నెట్ ట్యూబ్ పిల్లలసంఖ్య ఆరుకు చేరింది.

తె.దే.నాయకులుఆగ్రహిస్తే అధికార్ల బదిలీ తప్పనిసరి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 8 :

రాష్ట్రంలోని పలువురు ఉన్నతాధికారులు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆగ్రహానికి ఎరై, బదిలీలపైన బదిలీలవుదూ కలత చెందుతున్నారు. దీనికి తాజా ఉదాహరణ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు దర్శనానికి వెళ్ళిన తనను అడ్డగించాడనే కోపంతో ఒక తె.దే. పార్లమెంట్ సభ్యుడు ఒక పోలీసుఉన్నతాధికారిని బదలీ చేయించటంలో సఫలతను సాధించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

అమర్జ్ విశాఖపట్నం పర్యటనకు వెళ్ళిన శ్రీఎన్టీఆర్ అక్కడి గెస్ట్‌హౌస్‌లో దసరేనేనప్పుడు ఒక పార్లమెంట్‌సభ్యుడు నేరుగా ఆయన పున్నగదిలోకి వెళ్ళబోయారట. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కమల్‌కుమార్ ఆయన పార్లమెంట్ సభ్యుడనే విషయం తెలియక అడ్డగించటం జరిగింది. దాంతో ఆయన కోపగించుకొని "నిన్ను బదిలీ చేయిస్తాడు, పార్లమెంట్ సభ్యుణ్ణి నన్ను ఆపామాషీ మనిషను కున్నావా?" అని కమల్ కుమార్‌ను దూషించటం జరిగిందట ఆయన పార్లమెంట్ సభ్యుడన్న విషయం తెలిసిం తర్వాత శ్రీ కమల్ కుమార్ క్షమాపణ చెప్పి లోపలికి పంపినా ఆయన కోపాన్ని వీడకుండా "బదిలీ చేయిస్తాను" అని మరో మారు అంటూ ముఖ్యమంత్రిని దర్శించుకున్నారట.

చేసిన ప్రతిజ్ఞను ఆయన సాధించుకొని శ్రీ కమల్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని ఇంటలిజెన్స్ ట్రెయినింగ్ కాలేజ్‌కు ప్రిన్సిపాల్‌గా బదిలీ చేయించారని తెలిసింది. శ్రీ కమల్ విశాఖ అదనపు ఎస్.పి.గా వెళ్ళటానికి ముందు కూడ ఈ కాలేజ్‌కి ప్రిన్సిపాల్‌గానే వ్యవహరించారు.

మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన ఈ ఐ. పి.ఎస్ అధికారి ఈ పేరిందు బదిలీల వల్ల బాగా విసిగిపోయారని తెలుస్తోంది. మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయించుకొని వెళ్ళాలని ఆయన యోచిస్తున్నట్లు కూడ తెలుస్తోంది.

బదిలీ ఉత్తర్వులు వెళ్ళినప్పటికి అయన ఇంతవరకు జాయిన్ అవలేదనీ ప్రస్తుతం ఆ కళాశాల ప్రిన్సిపాల్ పదవిని ఇంటలిజెన్స్ ఎస్. పి. శ్రీసీతారామరావే నిర్వహిస్తున్నారని తెలిసింది.

బి.సి.ల సమస్యలపై కాంగ్రెస్ సోషలిస్ట్ ఫోరం పోటరాం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 8 :

వెనుకబడిన తరగతుల వారు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం పోరాడుతుందని లోక్‌సభలో కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ టి. బాలగౌడ్ పేర్కొన్నారు.

శనివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో శ్రీ బాలగౌడ్ పైవిషయాన్ని పేర్కొన్నారు.

వెనుకబడిన తరగతులకు కేటాయించిన రిజర్వేషన్లకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించేందుకు వీలుగా రాజ్యాంగ ప్రకరణలోని 4వ నిబంధనను సవరించాలని అయన కోరారు.

జాతీయ విజ్ఞాన ప్రదర్శనకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం

జబల్‌పూర్, నవంబరు 8 : ఈనెల 12వ తేదీ నుండి ఆరంభం కానున్న 16వ జాతీయ విజ్ఞాన ప్రదర్శనను రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్ ప్రారంభిస్తారు.

ఈ ప్రదర్శన నవంబరు 12 నుండి 19 వరకూ స్థానిక ఇందిరా మైదానంలో జరుగుతుంది.

కవిత్వ రచనలో ఉచిత శిక్షణ

సిద్దిపేట, నవంబరు 8 : జాతీయ సాహిత్య పరిషత్తు సిద్దిపేట శాఖ మెదక్ జిల్లా బొజ్జాపాక రచయితలకు కవిత్వ రచనలో సిద్దిపేటలో ఈనెల 22వ స్థానిక గీతా భవనంలో శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ బి. చంద్రయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు. పాల్గొనవారు ఈ నెల 15 వరకు తమ పేర్లను కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్తు సిద్దిపేటకు అంద చేయాలని అయన తెలిపారు.

విషవాయువు సోకి 5వేల మంది అస్వస్థత

అహమ్మదాబాద్, నవంబరు 8 : నగర శివార్లలోని బెహరాంపురా ప్రాంతంలో ఒక రసాయన కర్మాగారం నుండి విషవాయువు వెలువడటంతో 5000 మంది అస్వస్థులైనారు.

వారిలో యిద్దరి స్థితి ఆందోళనకరంగా వుంది. ఈ వాయువు ఆ ప్రాంతమంతా దట్టంగా కమ్ముకుందని అక్కడి వారు వాంతులు చేసికొన్నారని చీఫ్ ఫైర్ ఆఫీసర్ శ్రీ దస్తూర్ తెలిపారు.

కర్మాగారంలోనిఒకవాల్వ్‌పగిలిపోయి 'ఒలియం' వాయువు బయటకు వచ్చిందని తెలిసింది. కర్మాగారాన్ని మూసివేయవలసిందిగా యజమానిని నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్యాధికారి ఆదేశించారు.

పట్టాలు తప్పినప్యాసింజర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 8 : 0.375 కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ శనివారం సాయంత్రం ఇక్కడికి సమీపంలోని రాయనపాడువద్ద పట్టాలు తప్పింది.

ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

అరు బోగీలు పట్టాలు తప్పాయి.

సాయంత్రం 5 గంటలవేళ ఈ ప్రమాదం వాటిల్లింది.

విజయవాడకు వస్తున్న ఈ ప్యాసింజరు రాయనపాడు వద్దగల రేదిన్ వద్ద పట్టాలు తప్పింది.

ప్రమాదం కారణాలు తెలియరాలేదు. ఎస్‌పీల్లు తప్పుకొనడంతో ప్రమాదం వాటిల్లిందని చెబుతున్నారు. 10 రైలు పట్టాల మీదుగ మార్గం దెబ్బతినిపోయింది.

ప్రమాదం వార్త తెలిసి అధికారులు తమబందంతో అక్కడికి చేరుకొన్నారు. దెబ్బతిన్న మార్గం అదివారం మధ్యాహ్నానికి బాగుపడగలదని భావిస్తున్నారు. ప్రమాద కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.

ఉదయం కాజీపేటలో బయలుదేరిన ఈ ప్యాసింజరు 5 గం.కి విజయవాడ చేరుకొనవలసి ఉంది.

ఒకమార్గం దెబ్బతిన్నప్పటికి రెండవ మార్గంపై రైళ్ళ రాకపోకలకు ఇబ్బంది వుండదని చెబుతున్నారు.

అయితే శనివారం రాత్రి 9-30కి ఇక్కడకు రావలసిన గుంటూరుపోయే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి 12 గంటల వరకు ఇక్కడకుచేరుకోలేదు. 54 హైదరాబాదు, మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కూడ అలాగే ఆలస్యంగా నడుస్తుందని ప్రకటించారు.

ఇక్కడ నుండి హైదరాబాదుపోయే గోదావరి, గౌతమి ఎక్స్‌ప్రెస్‌లు కూడా ఆలస్యం అవుతాయని ప్రకటించారు.

ప్రమాదం వార్త తెలిసి రాష్ట్ర కరిగిన అధికారులంతా ఒకవైపు రాయనపాడుకు వెళ్ళగా మరో రైలు తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ప్రమాదం వార్త తెలిసి తమకు సంబంధించినవారి సమాచారం కోసం అనేకమంది రైల్వేస్టేషన్‌లోను, పత్రికా కార్యాలయాలలోను విచారించడం ప్రారంభించారు.

తెలంగాణా సాయుధపోరాటాన్ని స్వాతంత్ర్య పోరాటంగా గుర్తించాలి

సూర్యాపేట, నవంబరు 8 : తెలంగాణా సాయుధ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు భారత స్వాతంత్ర్య పోరాటంగా గుర్తించకపోవడం నిరసనను తెలియజేసారు. సూర్యాపేట గాంధిపార్కులోని "గాలి హనుమయ్య సభస్థలి"పై జరిగిన "తెలంగాణా సాయుధ పోరాట 40వ వార్షికోత్సవ" సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు రాష్ట్రీకమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ బి. దర్మభిక్షం అధ్యక్షత వహించాడు. ఈ సభలో కాసనపల్ల పక్ష నాయకుడు శ్రీ వి. హెచ్. రాజేశ్వరరావు, దేవరకొండ ఎం. ఎల్. ఎ శ్రీ బద్దు చౌహాన్, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీరామశర్మ, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు శ్రీ బొడ్డా నర్సయ్య ప్రభృతులు అనేక మంది పాల్గొన్నారు. శ్రీ గోవర్ధన్ స్వాగతం పలికారు. తెలంగాణా సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమర వీరులకు పర మొదట శ్రద్ధాంజలి ఘటించింది.

తదుపరి శ్రీబొడ్డా నర్సయ్య రచించిన "తెలంగాణా సాయుధ పోరాటం అనుభవాలు-జ్ఞాపకాలు" పుస్తకమును శ్రీ రావినారాయణరెడ్డి ఆవిష్కరించారు. తర్వాత శ్రీనారాయణరెడ్డి ఆదుర్లక మలాదేవిలో సహా 40 మంది తెలంగాణా సాయుధ పోరాట యోధులను శాలువలు కప్పి సన్మానించారు. 1972లో ఢిల్లీకి వెళ్ళి అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలిసి తెలంగాణా సాయుధ పోరాటాన్ని స్వాతంత్ర్య పోరాటంగా గుర్తించాలని విజ్ఞప్తిచేయగా ఆమె తనను అప్పటి హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకోమని చెప్పినట్లు శ్రీ నారాయణరెడ్డి తెలిపారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి తనకు క్యాబినెట్ హోదా చూపించారని, అందులో ఈపోరాటం స్వాతంత్ర్య పోరాటంకాదు జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన ఆర్థికపోరాటమని, 1947-48లో జరిగిన విలీనానికి వ్యతిరేక పోరాటమని తెలిపారని అయన తెలిపారు. ఆ విధంగా అనుకుంటే ఉప్పు సత్యాగ్రహం ఆర్థిక పోరాటంకాదా అని తను ప్రశ్నించానని, 47-48 లోని హైద్రాబాదు రాష్ట్రాన్ని స్వతంత్ర భారతంలో విలీనంచేసేటందుకు విరాకరించగా, తాము నిజాంకు వ్యతిరేకంగా పోరాడామని తాను తెల్పినట్లు శ్రీ నారాయణరెడ్డి తెలిపారు. అందుకు డాక్యుమెంటరీ సాక్ష్యాలు కావాలన్నా పంపించాను కాని ఇంతవరకు ఈ పోరాటానికి గుర్తింపురాలేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఆర్థికంగా సెన్షన్లైతే ఇస్తున్నారు కాని రాజకీయంగా దీనిని గుర్తించక పోవడం తీవ్ర విషయంగా పరిగణిస్తున్నానని శ్రీ రెడ్డి తెలిపారు. ఈ తెలంగాణా పోరాటాన్ని వెంటనే స్వాతంత్ర్య పోరాటంగా గుర్తించాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన తన పోరాట స్ఫూర్తిని జ్ఞప్తి చేసుకుంటూ, ఆ పోరాటంలో 4వేల మంది అసువులు కోల్పోయారని, జాగీర్దార్లు రద్దయినారని, చట్టబద్దమైన తెలంగాణా పోరాటం కేంద్రప్రభుత్వంపై తన ప్రభావాన్ని వేసి కౌర్దారి చట్టంను పటిష్టవంతంగా రూపొందించుటకు దోహదపడిందని తెలిపారు.

భారతదేశానికంతటికి 15వ ఆగస్టు 1947నాడు స్వాతంత్ర్యమొస్తే, 12 సెప్టెంబరు 48వరకు హైదరాబాదు రాష్ట్రం నిజాంపాలనలోనే ఉన్నదని, 13 సెప్టెంబరు 48నాడు మాత్రమే హైదరాబాదు రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చినదని, జిల్లా రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ బొడ్డా నర్సయ్య తెలిపారు తెలంగాణా సాయుధపోరాట యోధుల సంగ్రామ వలితమే నిజాం పోరాటానికి స్వస్తి పలికిందని అసలు ఆరోజులలో నైజాం ప్రభుత్వం పోవాలని గూడ కేంద్రానికి లేదని కాని తప్పని సరి పరిస్థితులలో మాత్రమే కేంద్రం హైదరాబాదు విలీనానికి అంగీకరించిందని అయన తెలిపారు

జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రామశర్మ కొనసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి హెచ్ రాజేశ్వరరావు కూడా ప్రసంగించారు

తె.దే.నుండి కాంగ్రెస్‌కి

హైదరాబాద్, నవంబరు 8 : మెదక్‌జిల్లా నుండి ఉరికింది తెలుగు దేశంపార్టీ వారిని కాంగ్రెస్‌లో వి.సి.సి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు చేర్చుకొన్నట్లు కార్యదర్శి శ్రీ మతి పరోజినిపుల్లారెడ్డి ప్రకటించారు

శ్రీ యతులు ఎం చంద్రమౌళి (స్కూళ్ళసర్పంచ్) బాపురెడ్డి(కన్గల్) గోవిందరెడ్డి (వెల్వూర్), చయ్య (అక్కపూర్) రామచంద్రారెడ్డి(చీకుడు) బొందయ్య (చెప్యాల్) రాజయ్య (అంధేయి) మల్లారెడ్డి(లింగారెడ్డిఎల్లి) దర్మయ్య (అల్వాల్) నారాయణ (దర్మపురం) శ్రీమతిచంద్రకళ (గుడికండ్లి) ఎల్లయ (లింగాపూర్)



దుబ్బాకసమితి మాజీ అధ్యక్షుని మృతి

సిద్దిపేట, నవంబరు 8 : సిద్దిపేట డివిజన్ దుబ్బాకసమితి మాజీ అధ్యక్షుడు శ్రీపీచర గోపాలరావు గుండెపోటు వలన మృతి చెందారు. ఆయన వయస్సు 59 సంవత్సరాలు. పది సంవత్సరాలపాటు ఉపాధ్యాయవృత్తిచేసి 1962లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి రాజకీయాలలో ప్రవేశించారు. 1969సంలో దుబ్బాక సమితి తొగుట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనారు. 1970సంలో దుబ్బాక సమితి అధ్యక్షునిగా ఎన్నికైనారు. 1976 వరకు అధ్యక్షునిగా కొనసాగారు. జనతా పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. తదుపరి తెలుగుదేశం పార్టీలో చేరారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

నాయకుడు – సంధ్య 70. మీరా, రామ్, సుహాస్, రాజధాని. సత్యం, అత్తగారూ జిందాబాద్–సంధ్య35, అమరావతి, రామచంద్ర, శ్రీకృష్ణ మహల్, వెంకటాద్రి, నవరంగ్, ఆరాధన.జ్యోతి(రామచంద్రాపురం)

ఈనాడు – పారడైజ్.

ముద్దుల మనవడు – శ్రీనివాస.

మావూరి మగాడు – దేవి 70. శ్రీకృష్ణపరిత్రమందిర్(ఉప్పల్) ప్రశాంత్.

శ్రీమతి ఒక బహుమతి – సుధాస్

శ్రీనివాసకల్యాణం – శాంతి

పసిపాపాడి ప్రాణం – సుదర్శన్70

చందమామరాసే – వెంకటేశ్వ

మనవడొస్తున్నాడు –సుదర్శన్ 35. మనోహర్, మీరాడిలక్స్, శోభన, అశోక్, కోణార్క్, ద్వారకామాయి, శ్రీదేవి

కోడలుదిద్దినకాపురం - తారకరామ, రౌడీబాబాయ్ - రాధిక, రాజ్యలక్ష్మి

ప్రెసిడెంటుగారిఅబ్బాయి–శ్రీరమణ.

ఇలేదొంగబు – అంబరీ

అడవిదొంగ – రాజేశ్వర్.

ఇంట

పంట దిగుబడి పరిస్థితి పై ప్రభుత్వానికి తాజా నివేదిక

సంగారెడ్డి, నవంబరు 8 :

జిల్లాలో పంటల దిగుబడి పరిస్థితిని అంచనా వేసిన తర్వాత ప్రభుత్వానికి తాజా నివేదిక పంపగలనని మెదక్ జిల్లా కలెక్టరు శ్రీ షఫీక్ ఉజ్ జమాన్ జిల్లా ప్రజాపరిషత్ సభ్యులకు హామీ ఇచ్చారు. సంగారెడ్డిలో వారం పరిషత్తు చైర్మన్ శ్రీ డి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో కలెక్టరు పై హామీ ఇచ్చారు.

జిల్లాలోని అనేక మండలాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఏర్పడిన, ప్రతుత్వం ఈ జిల్లాను అనావృష్టికి గురైన ప్రాంతంగా ప్రకటించవందుకు సభ్యులు తమ ఆందోళన అసంతృప్తి వెల్లడించారు, మెట్ట పంటలలో ఈ ఏడాది నాలుగోవంతు పంట మాత్రమే చేతికి వచ్చిందన్నారు. వర్షాభావంవల్ల పంటలు దెబ్బతిని పోయాయని సభ్యులు తెలిపారు.

కలెక్టరు షఫీక్ ఉజ్జమాన్ చర్చలో జోక్యం చేసుకుంటూ, పంటల దిగుబడి అంచనా వేయడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పంటలకోత ప్రయోగాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రయోగాల ప్రాతిపదికగా ప్రభుత్వానికి నివేదిక పంపగలనన్నారు. మండల ప్రజాపరిషత్తుల అధ్యక్షులు గ్రామాలలోని పరిస్థితి పై తమ అంచనాలు తెలిపితే, వాటినికూడా తన నివేదికలో పొందు పరచగలనన్నారు.

అనావృష్టిమీద ప్రత్యేక ప్రతిపత్తి శ్రీ కె. వంప్రశేఖరరావు దర్పంలో పాల్గొన్నాడు. కలెక్టరు అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, జిల్లా కలెక్టరు నివేదిక ఆధారంగా తాను ప్రభుత్వంతో చర్చించగలనన్నాడు.

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు రైతులకు సహాయం విత్తనాలు అందించలేకపోయినందుకు అధికారులను మందలించారు. నారాయణ ఖేడ్ శాసనసభ్యుడు శ్రీ శివరావు పేట్కుల్ ప్రసంగిస్తూ, వ్యవసాయశాఖ అధికారులు ఒకవైపున పొద్దుతిరుగుడు పువ్వు (సన్‌ఫ్లవర్) పంట పండించాలని ప్రచారంచేస్తూ, మరోవైపు వాటి విత్తనాలు సరఫరా చేయలేక పోవడంపట్ల తన విచారం వెలిబుచ్చారు.

సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ మునిసిపల్ సమితులలోని దాదాపు కొన్నత పాఠశాలలను బాలుర ఉన్నత పాఠశాలలతోపాటు జిల్లా విద్యాశాఖాధికారి పాలనకింకిది ఎదిరీ చేయడంవల్ల సంతృప్తి చెందలేదని ప్రభోన్నతరాల సమయంలో శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి అన్నారు. రెండు నెలల్లో ఉపాధ్యాయుల అభిప్రాయం తెలుసుకుని వాటిని మూల్యస్థితికి ఎదిరీ చేయాలని ఆయన అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించగలమని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు హామీ ఇచ్చారు.

హైదరాబాదు, నవంబరు 8 :

మాజీ మంత్రి శ్రీ టి. సమ్మయ్య తండ్రి శ్రీ వర్సయ్య ఈ నెల 4న వరంగల్ జిల్లాలోని తన స్వగ్రామంలో మరణించాడు. ఆయన వయస్సు 80. ఆయన కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలుఉన్నారు.

సాహితీవేత్త తుమ్మల వెంకట్రామయ్య మృతి

(ఆంధ్రపత్రిక విలేకరి)

విజయవాడ, నవంబరు 8 స్వాతంత్ర్య యోధులు, కమ్యూనిస్టు, జర్నలిస్టు అత్యంత్రలో ఒకరయిన శ్రీ తుమ్మల వెంకటరామయ్య శనివారం ఉదయం హఠాత్తుగా మరణించాడు. ఆయన వయస్సు 73. ఆయనకు భార్య, కుమారుడు, అల్లుడుకూడా వున్నారు.

ఆయన ఇటీవల ఉబ్బసం వ్యాధితో బాధపడుతున్నాడు. ఆదివారానికి తిరోజు ఉదయం 8-30 గంటలకు వెళ్ళిన శ్రీ వెంకటరామయ్య కుటుంబీకులు చేరించకపోయి పోయాడు. దాన్ని చికిత్సచేయకముందే ఆయన మరణించాడు

రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం నిర్మాణంలో శ్రీ తుమ్మల ఒకడు.

స్వాతంత్ర్యోద్యమంలో శ్రీ తుమ్మల గారి పాత్రను గ్లమిస్తూ కృష్ణాజిల్లా స్వాతంత్ర్యసమరయోధుల సంఘం వారిని సన్మానించింది.

శ్రీ తుమ్మల వెంకటరామయ్య గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కొల్లూరులో 1914 అక్టోబరు 6 న జన్మించారు. పెదారన్ విద్యాపీఠంలో విద్యాభ్యాసం చేశారు. నవశక్తి రహస్య పత్రిక 'స్వతంత్ర భారత్' ప్రకాశక్తి' వారపత్రిక తీతలలో సంపాదకవర్గ సభ్యులుగా పనిచేశారు. 'విశాలాంధ్ర' దినపత్రికలో ఉప సంపాదకులుగానూ, విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులుగానూ, 'ఉదయిని' సాహిత్య పక్ష పత్రిక సంపాదకులుగానూ, 1952-53 సంవత్సరంలో "ఇండియన్ రిటరేచర్" పత్రికాసంపాదకవర్గ సభ్యులుగానూ, 1946-48 సంవత్సరాలమధ్య "అభ్యుదయ" సంపాదకవర్గ సభ్యులుగాను

పనిచేశారు. 1962 నుండి జూలాటి వరకు "అభ్యుదయ" సంపాదకులుగా పనిచేశారు.

భారత కార్మికోద్యమ చరిత్ర, "పాంచ్ జన్య" "మాస్టర్ తిరుగుబాటు" మొదలైన గ్రంథాలను రచించారు. 1984లో వ్రాసిన "మాతృ హృదయం" గోర్కీ మదర్‌కు అనుకరణ కథ. "మన లెనిన్, "సోవియట్ కమ్యూనిస్టు (బోల్షివిక్) పార్టీ చరిత్ర" లను అనువదించారు "కవయిత్ – శిల్పం" "కారల్ మార్క్స్ జీవిత చరిత్ర" మొదలగు గ్రంథాలు రచించారు 1948లో బుద్ధవరంలో కామ్రేడ్ తుమ్మలపాటి చంద్రంగారితోపాటు అరెస్టు అయి పోలీసుల చిత్రహింసలకు గురి అయ్యారు 1948-51 సంవత్సరాల కాలంలో కడలూరులో డిటెన్యూగావున్నారు

ఇండో - జి డి ఆర్ మిత్రమండలి రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులుగా, విజయవాడ ఇండో - జి డి ఆర్ మిత్రమండలి అధ్యక్షులుగా పనిచేస్తూ వున్నారు సోవియట్ యూనియన్, జి డి ఆర్,లో పర్యటించారు.

ఆచార్య రంగా దూరదృష్టి

ఆచార్య రంగాగారు అత్యున్నతమైన పరిశోధనపట్టము అప్పర్ణ విశ్వవిద్యాలయమునుండి పొంది 1926 సంవత్సరమున ఇండియాకు తిరిగివచ్చిరి. తోడా మరియు అడంబరములుగల బ్రిటిషు వర్సమెంటు ఉద్యోగములు చేయుట ఇష్టములేక వ్యవసాయం కళాశాలలో ఆచార్యులుగా చేరిరి. ఆ సమయములోనే భారతీయ గ్రామిక వర్గము (వ్యవసాయ, గ్రామికవర్గము, పారిశ్రామిక గ్రామిక వర్గములు) సమైనవిద్య, జ్ఞానములేదని తరతరాలు ఈ గ్రామికవర్గము, పెట్టుబడిదారివర్గమునకు, పాంత వర్గమునకు భాష్యముచేయుచున్నదని, వారికిసరియైన విద్య, జ్ఞానము సమకూర్చిన భారతీయ స్వాతంత్రము రంగములో గ్రామిక వర్గములపాల్గొని భారతదేశమును దాస్యమునుండి విడుగగలదని తలంచిరి. సైమన్ కమిషన్లోగే, నైట్ స్కూల్స్ (రాత్రి పూట క్లాసులు) మరియు గ్రామములో పరియాపాఠశాలలు అన్నదాతైన పరియు అనుంగు శిష్యులయిన అన్నదాతైను పరియు దాదాపుమంది ప్రత్యక్ష శిష్యులను గ్రామిక వర్గమునకు చదువుచెప్పుటకు ప్రోత్సహించి అక్కడ కృషిచేసిరి. పై వదోజనవిద్యను భారతదేశమంతా అమలుపరచవలయునని నాటి కాంగ్రెసు నాయకులతో చర్చ సమావేశములు చేసిరి. ఇవి రాజకీయ దూరదృష్టియే గదా.

రాజకీయ, సాంఘిక రంగములో కాశీపాధుని నాగేశ్వరరావు వంటలుగాడు, ఆచార్య రంగాగారు చాలా సన్నిహితులు. 1937 లో రంగా గారు, వంతులుగాడు సెంట్రలు లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో వీరిద్దరు ఈ గ్రామిక వర్గమునకు సౌకర్యములు చేయుటకు కావలసిన నిధులను ఎన్నో మార్లు ప్రవేశపెట్టిరి. నాగేశ్వరరావు పంతులుగారి అకాలమరణము తన ఉద్యమమునకు మరియు భారత గ్రామిక వర్గమునకు తీరనినష్టము జరిగినది. అప్పుడే రంగాగారు తలంచి దాదాపు వదిలినాడు.

బి.ఆర్. అంబేద్కరు సమదృష్టిగల ఆధునికమనువుగాయగుటకు శ్రీ ఆచార్య రంగాగారు ప్రత్యక్ష కార్యకర్తృత్వపాత్రుడు. 1947లో డోమినియన్ ప్రతిపత్తిగల స్వాతంత్ర్యమురానాటి కేంద్ర రాజ్యాంగ సభ ఎన్నికయినది, డా. రాజేంద్రప్రసాదు, పండితనెహ్రూ, రాజాజీ, అల్లాడి మొదలగువారు అందుపట్టుడు. భారతదేశం మొత్తముమీద ఏమేదావి రాజకీయవేత్త కూడా డా. బి.ఆర్.అంబేద్కర్ పేరును సూచించలేదు. అట్టి క్లిష్టదశలో ఆచార్య రంగాగారుడా.అంబేద్కర్‌ను అరాజ్యాంగ నిర్మాణ సభలో సభ్యునిగా చేర్చాలని పట్టుపట్టి విజయం సాధించిరి.

1950లో ఆచార్యరంగాగారు ప్రధాన మంత్రియైన నెహ్రూగారికి చైనా విషయములో తీవ్రముగా హెచ్చరించి చైనా దాడములు పరిష్కరించుకొనమని హెచ్చరించిరి. ప్రముఖ రక్షణ దేనాని, నివులుదైన బిగ్రిగేడియర్ దార్వీ తన పాకారియన్ బ్లండర్ అనుగ్రంథమందు ఈ విషయాన్ని వ్రాసారు.

ఆచార్య రంగా గారు రచించిన సుమారు 36 గ్రంథములు ప్రపంచములో వ్యవసాయ పారిశ్రామిక వర్గములకు అనువైన మార్గదర్శకములు. ప్రపంచ రైతుదినోత్సవములో పదవయుగములో ఇటాలియన్ టీన్ తుగ్లక్, 20వ శతాబ్దములో జోసఫ్ స్టాలిన్ కొన్నివందల మంది రైతులను చంపి చేసినారు. అటువంటి చరిత్ర ప్రపంచ రైతు దినోత్సవములో పునరావృతముకాకూడదని రంగా గారి అభిప్రాయము.

శాసన శాసనములు మరియు జాతి భేదములు గ్రామిక వర్గమును బలహీనపరచునని ఈ అనుంగు శిష్యుడైన అన్నదాతైన తమిళనాడు ముఖ్యమంత్రి అయినప్పుడు పలుమార్లు ఇచ్చారు.

శివాజీ దరిద్ర యోధుడు అన్నదాతైనాడు వ్రాసినది పరిశోధనీయమైనదని, అన్నివర్గముల సహకారముతోను పేద ప్రజాసామ్యమునకు కృషి చేయమని చెప్పినాడు. శ్రీ అన్నదాతైన సైనికముగానే నడుచుకొని భారతదేశము లోని పేద ప్రజలకు ఆదర్శ ముఖ్యమంత్రిగా ఎంతో ప్రసిద్ధి నొందిరి.

ఆచార్య రంగా గారు పదవిని ఎప్పుడు ఆశించలేదు, ఈయన రైతు. కార్మిక శ్రేయస్సుకే ధ్యాంగుకారు. తన 55 సంవత్సరముల పార్లమెంటు అనుభవముతో ఏ పదవికి ఆశపడ లేదు. ఆయన యొక్క ఆశయము రైతు కూలీ పక్షా రాజ్యము.

ఆచార్య రంగా గారు 87వ జన్మదిన ఉత్సవ సందర్భముగా ఇప్పటి క్లిష్ట పరిస్థితిలో ఆయన రాజకీయ దూరదృష్టి, అనుభవము, ఇంకా కొంత కాలము భారతదేశమునకు వస్తుంది.

–అన్నే సాంబశివరావు

మాజీ గ్రామాధికారులారా! పరిహారానికి దరఖాస్తు పంపండి

కడప, నవంబరు 8 :

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు పది రోజులలోగా నష్టపరిహారానికి దరఖాస్తులు దాఖలు చేసుకోవలసిందిగా మాజీ గ్రామాధికారులను జిల్లా రెవిన్యూఅధికారి కోరారు. ఈ దరఖాస్తులను మండల రెవిన్యూ అధికారులకు సమర్పించవలసి ఉంటుంది. గడువు లోపల దరఖాస్తులు పంపక పోతే బకాయిలు లేనట్లు భావిస్తామని ఆయన అన్నారు.

నెల్లూరులో సహాయక బృందాలు

యుపిఎస్‌ఎస్ నుండి నెల్లూరు జిల్లాలో సహాయక కార్యక్రమాలలో సహకరించటానికి ఏడు బృందాలను పంపినట్లు కడపజిల్లా కలెక్టర్ శ్రీమతి చందనాఖార్ తెలిపారు.

ఒక్కొక్క బృందంలో ఒక గెజిటెడ్ అధికారి, ఒక నాన్ గెజిటెడ్ అధికారి వుంటారు. వారితోపాటు 10 జీపులను కూడా పంపారు.

బోగస్ రేషన్ కార్డుల పట్టివేత

కడప జిల్లాలో బోగస్ రేషన్ కార్డులకై జరిపిన ఆకస్మిక తనిఖీలలో దాదాపు 28,000 బోగస్ కార్డులను పట్టుకున్నట్లు కడప కలెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు.

రూ. 840/- ఆదాచేయండి

గొప్ప ఉచిత బహుమతి పొందండి.

సోనీ స్టీరియో టు-ఇన్-ఒన్

స్టీరియో డాబిల్ రికార్డింగ్ గలదు. అదనపు స్పీకరు. ఇయర్ ఫోన్ జాక్ సౌకర్యంగలదు. ఆటోస్టాప్, ఆటోమాటిక్ కంట్రోల్. దృఢమైన అంగుళాల బ్యాటిసెట్. ఏసి/డిసి 220 వోల్టులపై పనిచేస్తుంది. ఎంబెడ్ కంపెన్సేటర్‌తో మ్యూజిక్ లైట్ గలదు. అడ్వాన్స్ అవసరలేదు, 12 నెలల గ్యారంటీ. పేల్‌చెయిన్ లింక్‌ప్లాన్ క్రింద ఇవ్వబడును. ధర రూ. 280/- అపృష్టవంతులైన ఖాతాదారులకు బంగారు చెయిన్ & సోనీ ట్రాన్స్‌స్టర్ ఉచితం. అర్డరు పంపండి. SAMRAT SALES

4648/21, Darvagani, P.B. No. 7174, New Delhi-2

మధుమేహ (DIABETES) రోగులకు వర్జ ప్రసాదము!

మధుమేహం వలన ఉత్పన్నమయ్యే అనివార్యమైన దప్పిక, మూత్రకోశ తీవ్రం, అలసట, నిద్రపట్టక పోవుట శరీరంలో నొప్పి రైంగిక్షమైన బలహీనత లోపాలోళకు మామూలు ఆరోగ్యపరిస్థితి క్షీణం వంటి అన్ని కాలము తంగాపూరంపర్యంగా నయినట్లే శ్రీహకీమ్ ఎస్. ఎం. శ్యాద్ధి తొలగిపరగలరు. ఈ వ్యాధి వలన రోగి అలవాటుగా మందులు వాడకం వంటి నిమిత్తి పొందుము. కాదు పోగొట్టుకున్న బలాన్ని వైద్య శక్తి తిరిగి పొందగలుగుతారు

డయబెటిస్ క్లినిక్ వైద్యపేషంట్ ఎదుట యూనిక్‌పుర హైదరాబాదు-23 ఉ. 9 గం. నుండి 12 గం., సా. 4 నుండి 6 గం వరకు ఫోన్స్ క్లినిక్ : 525740 ఇల్లు : 41085 శుక్రవారం సెలవు

KHAN & SONS

ADMISSION NOTICE

ఉద్యోగఅవకాశములు! ధరఖాస్తులు కోరబడుచున్నవి!!

ఆంధ్ర, తమిళనాడు పాఠశాలలలో ట్రాయింగ్ టీచర్స్ & టైలరింగ్ గాను మరియు గవర్నమెంట్ డిప్లొమాలలో TRACERS గా నియమించబడుటకై A P GOVT వారు నిర్వహించు ట్రాయింగ్ టైలరింగ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడుచున్నవి పరీక్షలు ఆంధ్రప్రదేశ్‌లో 20 సెంటర్లలో నిర్వహించబడుచున్నవి

1. ట్రాయింగ్ శిక్షణా కాలం 45 రోజులు మాత్రమే
2. టైలరింగ్ శిక్షణ కాలం 45 రోజులు మాత్రమే

శిక్షణలో చేరుటకు కావలసిన విద్యార్హతలు 8th పాస్ గుంటి డిగ్రీ పాస్ లేదా మెయిల్ జీతము : ఉత్తీర్ణులైనవారు నెలకు రూ 1050/ నుండి రూ 1250/ వరకు పొందవచ్చును

శిక్షణ పూర్తి అయ్యేవరకు హాస్టలు వసతి ఉచితముగా యివ్వబడుతుంది

జోడన వసతి తలలు చేరదలచినవారు 10 రోజులు లోపుగా ఈక్రింది అడ్రసుకు రూ 5/ M.O చేసి ధరఖాస్తుఫారము మరియు పూర్తి వివరములను పొందవచ్చును

రమనుచిత :- నర్సరీ కోర్సు AP GOVT టెక్నికల్ లోపు వారికే యివ్బబడును

CORRESPONDENT :
ANNAPURNA TECHNICAL TRAINING CENTRE
A.P.GOVT-Regd.No 36/87, A.T.AGRAHARAM, GUNTUR-522004 A.P.

కవితా 'శరధి' 'దాశరధి'

పిట్టంత మనిషి కాని
కలం ఎత్తినా గళం విప్పినా
చెట్టంత 'మనీషి' !

కోటి గుండెల రగులు వ్యథను
కోటి రతనాల వీణమీద మీటి
సమర శంఖాలు వొత్తినట్టి మేటి!

నాటినుంచి నేటివరకు
తిమిరంతో సమరం నిరంతరం
సాగిస్తున్న అభ్యుదయ ధురంధరుడు !

నిత్య నూతన కవి ప్రజల 'నిండుమనిషి
అందరికీ యిష్టమైందంతని 'సరధి'
ఎందుకో మృత్యువుకి కష్టమైంది మరి?

అతను వెళ్ళిపోయాడు తలఎత్తి
పోరాడుతూ : అంత మాత్రాన
ఆగిపోదు వీగిపోదు అతని కవితా శరధి!

అతని ప్రతిపద్య మొక్కొక్కదీపమై
ఎక్కుపెట్టి వదిలిన బాణమై
సాగిస్తూనే వుంటుంది "తిమిరంతో సమరం !"

– వీరాజీ

బందరు లారీ క్లీనరు మాయం: తండ్రి ఫిర్యాదు

బందరు, నవంబరు 8 : రెండేళ్ళుగా లారీ మీద క్లీనరుగా పనిచేస్తున్న దారి దాస్కరరావు (18) అనే హరిజన యువకుడు దొంగతనం చేసి డబ్బు ఆరోపణపై అతన్ని లారీటనదుకట్టాడాన్ని వెంకటేశ్వరరావు, లారీ డ్రైవరు వంకాయం రాము పట్టుకొని రాబట్టునన్ పేదలోని లారీ బ్రోకరు ఆఫీసు వద్ద కరెంటు స్తంభానికి కట్టి, కాళ్ళు క్రింద చేతులు దూర్చి, మధ్య కర్ర దూర్చి కాళ్ళకట్టి వేశారట. పై బట్టలువుడతో పాటు మరో నల్లగుడ్డ క్రాగి పైకాలి కంగా దారుణంగా హింసించి పృహకోల్పోయిన స్థితిలో ఆ యువకుని (క్లీనరు) మాయం చేసారని, యిది మహానదానగర్ వాస్తవులపోటు అనేకులు చూచి చెప్పగా, తానువెళ్ళి అడుగగా తమకు ఏమీ తెలియదు- ఎక్కడకు పోయాడో తెలియదని సమాధానం యిచ్చారని, క్లీనరు తండ్రి దాసరి రామయ్య నేడు పోలీసు ఎస్.పి., కలెక్టరు,డి.ఎస్.పి., హోంమంత్రిగార్లకు వినతిపత్రాలు పంపాడు.

ఈ సంఘటన ఈనెల 1వ తేదీ జరిగిందట

నా కుమారుడిపై ఎన్నో ఆశలు పెట్టుకుని బ్రతుకుతున్నానని, పెండ్లికావల్సిన కుమార్తెకూడా వుందని, ఈ బాధలో వున్న నాకు, నా కుమారుని అంతర్ధానం గురించి దర్యాప్తు చేయించాలని అర్జీలో యువకునితండ్రి కోరాడు. లారీ ఓనరు, డ్రయివరుల చిరునామాలు కూడా ఈ అర్జీలో యిచ్చాడు.

ఈ పైశాచిక కృత్యాన్ని ఖండిస్తూ సర్వభారత యువజనసంఘం, రైతుకూలీ పేదలసంఘం, ఈ దాడుజరిపిన వారిని వెంటనే అరెస్టుచేయాలని కోరుతున్నది. (వి)

ముడుపులు చెల్లిస్తేనే చెక్కులపై సంతకాలు

బందరు, నవంబరు 8 : ప్రభుత్వం ఏప్రిలునుండి పంచాయతీ సర్పంచులకు చెక్కులపై సంతకంచేసే అధికారం తీసివేసి, పంచాయతీ విస్తరణ అధికార్ల కౌంటర్ సంతకం విధానం అమలులోకి తేవటంతో ఈనాలోని చాలామంది పాట్టుపైం సిబ్బందితోపాటు పూర్తికాలం ఉద్యోగులుకూడా అనేక విధాల బాధలకు లోనవుతున్నారు

ప్రతిమాసం సర్పంచులు జీతాలు, మొదలగు బిల్లులకు వ్రాసియిచ్చిన చెక్కులపై పంచాయతీ విస్తరణాధికారి సంతకం కొరకు వారంనుండి నెలరోజుల వరకు ఈ అధికారుల యింటి చుట్టూ తిరిగితే తప్ప సంతకాలు కావడం లేదు

చెక్కులోని మొత్తాలనుబట్టి బందరుండి పైమొత్తాలు వీరికి ముడుపు చెల్లించితేనే సంతకం చేస్తున్నారు. లేదిపో ఏదో ఒక పాకుతో సర్పంచ్‌ను రమ్మనటం, రిగాడ్డులు తీసుకురమ్మనటం జరుగుతోంది.

సర్పంచులు వ్రాసియిచ్చిన చెక్కులు రద్దు పరచి అదనంగా బిల్లులుచేర్చి, మరల చెక్కు వ్రాయించుకురమ్మనటం, లేదా ముందు వ్రాసిన చెక్కుమొత్తం నుండి కొన్నిబిల్లులు తగ్గించడం చేస్తున్నారు

చెక్కు తీసుకొని వెళ్ళినవారికి ఎదో ఒక రకమైన వస్తువూపేరా ఇంతెంత లుచ్చి తీసుకొని రమ్మంటున్నారట.

"అందునాపాట్టైం గుమస్తాలను చెక్కుచేయక కించపరస్తూ అసభ్యకరమైన పదాలు వాడటం, చౌకపుగా వాడుకోవటంకూడా చేస్తున్నారట

తమపనులు చేయమని ఎదుకు మాట్లాడే పాట్టుపైం సిబ్బందిని, బెదిరిస్తున్నారట. తమవిషయాలను దయతో పరిశీలించి తమకు రక్షణ కల్పించాలని, తగుచర్యలు తీసుకోవాలని పాట్టుపైం పంచాయితీ సిబ్బంది సంఘం-ప్రతా సదస్సులో మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డికి అందచేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. (వి)

దాశరథికి పి.సి.సి. శ్రద్ధాంజలి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 8 :

విప్లవకవి, స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ఆస్థాన కవి డాక్టర్ దాశరథి మరణానంతరం ప్రదేశ్ కాంగ్రెస్ తీవ్రసంతాపం వ్యక్తం చేసింది.

గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన ఒక సమావేశంలో శ్రీ దాశరథి మరణానికి తీవ్ర సంతాపాన్ని, ఆయన కుటుంబసభ్యులపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఒక తీర్మానం ఆమోదింపబడింది

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమతి వి. నరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సర్వశ్రీ కె. రోశయ్య, పి. నర్సారెడ్డి ఎ. చక్రపాణి, యు. పుల్లిభట్టనశర్మ శ్రీ దాశరథి గుణగణాలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

"ఏమండీ. ఆ భరించలేని నొప్పి ఏమైంది?"

మేలుపరచబడిన అమృతాంజన్ వాడడంతో,

కోమలమైన అమృతాంజన్‌ను చాలా సులభంగా రాసుకోవచ్చు.

మృదువైన అమృతాంజన్‌తో చాలా సులభంగా 'మర్దనా' చేయవచ్చు.

తలనొప్పులను, వొళ్ళు నొప్పులను, కీళ్ళ నొప్పులను, కండరాల నొప్పులను మరియు వెణుకులను మేలుపరచబడిన అమృతాంజన్ మునపటికంటే అతి త్వరితంగా వుపశమింపజేయగలదు !

మేలుపరచబడిన
అమృతాంజన్

Amrutanjan Limited

మీ మోముపై చిరునగవులను శీఘ్రంగా- తిరిగి వికసింపజేయగలదు!

OBM 149 TG R

యువర్ అటెన్షన్ ప్లీజ్!!

మద్రాసు సినీ నగరంలో అపూర్వ హీరో సమ్మేళనం!!

నవ చలన చిత్ర వారపత్రిక
సినిమారంజని
11-11-87 సంచికలో ముచ్చటగొలిపే, మనోజ్ఞమైన ముఖ చిత్రంలో చూడండి!!

★ మాధవి కళ్ళు అందానికి నకళ్ళు అంటారు! ఎందువల్ల?
★ రొట్టి ముక్క కోసం క్యూలో నిలుచున్న శృంగార తార ఎవరో తెలుసా?
★ కృష్ణంరాజు, గౌతమి జాగింగ్ ఎందుకు చేస్తున్నారు? ఏమిటా కథ?
★ ఎన్. టి. ఆర్., కృష్ణ ఇద్దరూ మాస్ హీరోలే!! ఈ మాట చెప్పిన మహారథుడి గురించి ప్రత్యేక వ్యాసం!
★ విశాఖ తీరంలో రస "రమ్య" కేళి రహస్యం!!
★ సలింగ సంపర్కంపై విడియో చిత్రం! విడియో రంజని శీర్షికలో చదవండి!!

ప్రతి పేజీ ఒక ప్రత్యేకం!!

సినిమా రంజని * ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో అపురూపం!!
24 పేజీలు * వెల – రెండు రూపాయిలు

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972

సినిమా-సినిమా

మండే పొయ్యి

అసలు సినిమా చూసేదెందుకు? ప్రొద్దుటినుండి సాయంత్రం వరకు కష్టపడిన మనిషి ఆ కష్టాన్ని మరిచి పోయి ఆనందంగా కాలక్షేపం చేయ డానికి సినిమాకు వస్తాడు. సినిమాచూసే మూడుగంటలు తన కష్టాన్ని మరిచి పోయి ఆనందింతో గడుపుతాడు. ఇది ఏ తరహాలో మాట.

ఈనాడు సినిమాకెళితే ఎప్పుడు సినిమా లవుతుందా, ఎప్పుడు ఇంటికి పోదామా అని ఎదురుచూడవలసి వస్తుంది అందుకు కారణం: ఇప్పటి సినిమాలో హింస్యం చూస్తే మనకు ఎదురుపొస్తుంది సామాన్య మానవునికి అర్థంకానిరీతిలో డిస్కో డాన్సులు, అర్థంలేని పాటలు, జాతి గౌరవాన్ని తుంటగలిచే రెండర్థాల సినిమాలు, అశ్లీల దృశ్యాలు ఒక్కసారి మన పూర్వపు సినిమాలను గుర్తుతెచ్చుకుంటే ఎవ్వరికైనా ఇప్పటిసినిమాం మీద రోత పుట్టక మానదు ఇప్పటి సినిమాలకు వెళితే "కాలే పెంపీదిమంచి మండే పొయ్యిలో" ఎడినట్లవుతుంది.

ఈ పరిస్థితిని నిర్మాతలు గ్రహించి ఎడ్జాటయోగకు సినిమాలు తీయాలని కోరుతున్నాను.

—గుత్తుల సుభాష్

ఏకైక వినోదము

చాలా మందికి అందుబాటులో ఉండే ఏకైక వినోదం "సినిమా" నిత్యము చాలామంది సినిమాలనుచూచి ప్రభావితు లగుచున్నారు. కొందరు నిర్మాతలు కేవలం ధనార్జన దృష్టితో చేపట్టుచు, ధనసంపాదనకు అవసరమైన తరహాలో చిత్ర నిర్మాణము చేయుచున్నారు. దాని వలన కళాదృష్టి, శ్లేషగర్భిత గీతములు హత్యలు, దోపిడీలు, మానభంగములు క్రౌర్యము. హింసవంటి అవాంఛనీయ విషయములే నేటి సినిమాల్లో కన్పించు చున్నాయి. వీటివలన మర్కు పచ్చ కారని బాలబాలికలు, యువతీ - యువ కులు తప్పుదారులు త్రొక్కుచున్నారు. వేషం, భాష తీర్చిదిద్దుటలో సినిమాలే "ముఖ్య" కారణం- ఒక వింత సినిమాలో చూపినంతనే మనవాడు దానిని నిజజీవితమునందు అనుసరించుచు కష్టములు పాలగుచున్నారు.

సి. హెచ్. ఉమాదేవి

వ్యాపార చిత్రాలు కూడదు

నేటి మానవుని జీవితమునై ఎక్కువ ప్రభావాన్ని చూపేవి సినిమారాక్షసే. సినిమాలు మానవ జీవితంలో ఒక భాగమైపోయాయి. అయితే నేటి సినిమాలు ఎంతవరకు సమాజానికి మేలు చేయ గలుగుచున్నాయి అని ప్రశ్నిస్తే



"అతి తక్కువ మాత్రమే" అను సమాధానం వస్తుంది. ప్రస్తుతం వస్తున్న చిత్రాలన్నీ వ్యాపార దృక్పథంతో నిర్మించినవే అనుటలో ఏ విధమైన సందేహం లేదు. అయితే కొన్ని సంస్థలు నిర్మిస్తున్న చిత్రాలు చాలా విజ్ఞానదాయకంగాను, సామాజిక స్పృహ కల్గించేవిగాను, వాస్తవానికి అద్దం పట్టినట్లుగాను ఉంటున్నాయి. సంతోషదాయకమే. కాని ఇటువంటి చిత్రాలకు పెద్దగా నేడు ఆదరణ లభించడం లేదని నిస్సంకోచంగా చెప్ప వచ్చును. అసత్యకరమైన దృశ్యాలు, అర్థ రహితమైన పాటలు, ద్వంద్వార్థాలు గల సినిమాలకు నేడు మంచి డిమాండ్ ఉందని చెప్పడంలో తప్పు లేదేమో!

—యస్. సత్యరాజు

కరువు సమయాలలో కేంద్రం కర్తవ్యం

ఏ రాష్ట్రంలోనైనా కరువు ఎప్పుడు సంభవించినా సహాయ కార్యక్రమాలను చేపట్టవలసిన బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వాలదే. అప్పుడు రాష్ట్రప్రభుత్వం చేపట్టవలసిన సత్వరచర్యలను ఫ్యామిన్ కోడ్, స్కార్సిటీ-హేమ్యుయల్ లలోవివరంగా పొందుపర్చారు ఫ్యామిన్ కమీషన్ సమర్పించిన కరువు నివేదిక ఆధారంగా ఆనాటి మద్రాసు ప్రభుత్వం 1878లో ఫ్యామిన్ కోడ్‌ను ఏర్పాటు చేసింది. దాన్ని 1905లో, 1938లో సవరించారు. 1974 వరకు ఫ్యామిన్ కోడ్ ఆధారంగా కరువు సహాయ కార్యక్రమాలను చేపట్టుతూ వచ్చారు. ఆ తర్వాత ఆ కార్యక్రమాలలో స్వల్ప మార్పులు జరిగాయి. తెలుగుదేశం ప్రభుత్వం కరువు సహాయ కార్యక్రమాలలో మౌలిక మార్పులు తెచ్చింది. స్వల్పకాలములో పూర్తి అయ్యే పనులను చేపట్టి వాటి ఫలితాలను ప్రజలకు అంద చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు చెక్ డ్యాంలు, చెరువులు, తూటచెరువులు, సేద్యపు బావులు, ఎత్తిపోతల పథకాలకు ఎక్కువ ప్రాధాన్యంఇస్తున్నారు. పనులున్న ప్రాంతాలలో బారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాలు చేపట్టారు.

కరువును ఎదుర్కొనడం ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతే. అయితే తీవ్ర కరువు వచ్చినప్పుడు, బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద కూడా లేక పోలేదు. ఎందుకంటే కేంద్రం రాష్ట్రాల సమాఖ్య, కేంద్రానికి ఆదాయవనరులు సమకూర్చేది కూడా రాష్ట్రాలే. చాలా రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటి పరిపాలనను సక్రమంగా నిర్వహించడానికి కూడా సరిపోవడం లేదు. అని తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటాయని అరికట్టడం పొరపాటే అవుతుంది. రాష్ట్రాలు బలంగా ఉంటేనే కేంద్రం పటిష్టంగా ఉంటుంది. అందువల్ల కరువు లాష్ట్రాలలో సహాయ కార్యక్రమాలు అమలు చేయడానికి కేంద్రం ఎక్కువ నిధులు ఆ రాష్ట్రాలకు విడుదల చేయాలి. అంతే కాకుండా- కరువుతో, తుఫానులు వరదలు వంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసికట్టుగా పని చేయడం ఎంతైనా అవసరం.

రాష్ట్రాలు ఆశించిన మేరకు, అనుకొన్న సమయానికి కేంద్రం సహాయాన్ని ఏనాడు అందించలేదు. కంటితుడుపుగా ఏదో కొంత డబ్బు ప్రణాళిక సహాయం క్రింద రాష్ట్రాలకు విడుదల చేస్తుంది. రాష్ట్రంలో తీవ్ర కరువు ఏర్పడినప్పుడు కేంద్రమే మొత్తం డబ్బును భరించాలని- ఆ మొత్తం నిధులనురాష్ట్రాలకు గ్రాంటుగా మంజూరు చేయాలని ఏడవ ఫైనాన్సు కమీషన్ సిఫారసు చేసింది. అట్లా వీలుకాకపోతే, కనీసం 50 శాతం నిధులను ఋణంగా, మిగతా నిధులను ఎక్స్‌గ్రేషియాగా మంజూరు చేయాలని కూడా ఆ కమీషన్ సూచించింది. కేంద్రం అంగీకరించ లేదు. వరుసగా 3 ఏళ్ళు కరువు వాతబడ్డ రాష్ట్రంలో సహాయ కార్యక్రమాలకయ్యే ఖర్చులో కేంద్రమే సగం భరించాలని ఎనిమిదవ ఫైనాన్స్ కమీషన్ సూచించింది. దాన్ని కూడా కేంద్రం తుచ తప్పకుండా అమలు చేస్తుందన్న నమ్మకం లేదు.

కరువువల్ల రాష్ట్రంలో ఆహార ధాన్యాలకు, త్రాగునీటికి, పశుగ్రాసానికి తీరని కొరత ఏర్పడుతుంది. తిండి గింజల ధరలు ఆదుపులో ఉంచడానికి నిలవ వున్న ఆహార ధాన్యాలను కేంద్రం వెంటనే రాష్ట్రాలకు విడుదల చేయడం అవసరం. వ్యవసాయ కూలీలకు, చిన్నకారు, సన్నకారు రైతులకు ఉపాధి కల్పించడానికి గ్రామీణ ఉపాధి కల్పనా పథకం, గ్రామీణ కార్మిక ఉపాధి గ్యారంటీ పథకం, సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకాలు క్రింద అదనంగా నిధులను విడుదల చేయడం సమంజసం. మంచినీటిఎద్దడితీవ్రంగా ఉన్న గ్రామాలలో, పట్టణాలలో త్రాగునీరు సరఫరా చేయడానికి రాష్ట్రాలు, కోరిన మేరకు నిధులను విడుదలచేసి వాటి వినియోగంపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలి. వర్షాలు సరిగా కురవని ప్రాంతాలలో తరచుగా వస్తున్న కరువులను అరికట్టి, వాటిని ఎదుర్కొనుటకు మారకుండా నిరోధించడానికి నీటి పారుదలసౌకర్యంకల్పించడమే ఏకైక మార్గం అందువల్ల జాతీయాభివృద్ధి ఉపయోగపడే భారీ నీటి ప్రాజెక్టులు, ఏ రాష్ట్రంలో ఉన్నప్పటికీ, వాటిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి దేశపు మొత్తం వనరులతో నిర్మించాలనే ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావు సూచనలను కేంద్ర ప్రభుత్వం ఎంత త్వరగా అమలుచేస్తే దేశానికి అంత మంచిది.

—పి. రాజారత్నరావు

డాక్టర్ కబుర్లు

హృద్రోగాలు రాకుండా చూసుకోవటం

హృదయ నిర్మాణము, హృదయం లోను, రక్తనాళాలోను రాగల రోగలను గురించి వాటికి దోహదం చేసే పరిస్థితులను గురించి గత సంచికలో వారాలుగా తెలుసుకుంటూ వచ్చాము.

హృద్రోగాలు వచ్చిన తర్వాత వాటిని పోగొట్టడానికి చాలా ప్రయాస పడినా సరిగా ఉండని సందర్భాలు చాలా ఉంటాయి. వైద్య సహాయంలేక కొందరు, తగిన పరికరాలు, అయుధాలు మందులు దొరకక కొందరు, ఆర్థిక స్థోమతులేక మరికొందరు, అజ్ఞానం వల్ల- తమ రోగానికి చికిత్స సులభం అని తెలియక- చికిత్స ఎక్కువ లభ్యమవుతుందో అనుకు తెలియక చాలా మంది ఈ రోగాలను తెప్పించుకోవటం ఒకప్రక్క ఉండగా, ఉన్న రోగాన్ని మరికొంత పెంచుకోవటం తద్వారా పెద్ద పెద్ద వైద్యులు కూడా ఏమీ చెయ్యలేకపోయే పరిస్థితి ఏర్పడటం జరుగుతూ ఉంటుంది.

ఈ రోగాలను రాకుండా చూసుకోవడం చాలా ముఖ్యం.

రుమాటిక్ హార్ట్ డిసీజ్

సాంఘిక, ఆర్థిక వ్యవస్థ పెరగటం వల్ల పాశ్చాత్యదేశాలలో ఈ రోగంవల్ల వచ్చే హృద్రోగాలు తగ్గుముఖం పట్టాయి. గొంయినెప్పి వచ్చిన వెంటనే పెన్సిలిన్‌వంటి మందులవాడకం ఇలా తగ్గిపోవటానికి మరింత దోహదం చేసింది.

రుమాటిక్ జ్వరం వచ్చిన వారికి సాలిసిలేట్లతోబాటుగా పెన్సిలిన్‌వాడటం చాలా ముఖ్యం. రోగికి పూర్తివిశ్రాంతి చాలా అవసరం అవుతుంది. రుమాటిక్ జ్వరం వచ్చిన వారికి ఆ వెంటవెంటనే వైద్య పర్యవేక్షణ అవసరం.

ఈ రోగంఉన్నవారికిపౌష్టికాహారం ఇవ్వటం వల్ల శరీర దారుఢ్యం పెరిగి రోగాన్ని సులభంగా తట్టుకొనే అవకాశం ఉంటుంది.

రక్తపుపోటు - అతిరోస్క్లిరోసిస్

ఈ వెంటా సాధారణంగా మధ్య వయస్కులలోను, వయస్సుమీరిన పెద్ద వారిలోను వచ్చే అవకాశం ఉండటం వల్ల, ఆ వయస్సువారు తగినంత శరీర వ్యాయామం చెయ్యటం, మానసిక ఆందోళన కలిగే పరిస్థితులను దరిచేరనీయకపోవడం, సిగరెట్లు, బీడీలు, చుట్టలు మున్నగు వాటి వాడకం పూర్తిగా మానడం. అతి స్థౌల్యాన్ని ఆహారం కట్టుదిట్టం చెయ్యటం ద్వారా తగ్గించటం, శరీరానికి అధిక శ్రమ కలగకుండా చూడటం, మామూలుగా తీసుకోతగిన మందు జాగ్రత్తలు. ఈ రోగాలు రాకుండా చూసుకోవటానికి దాదాపు అన్ని రకాల వైద్యసిద్ధాంత కార్యక్రమాలు మార్చవలసి.

ఈ రోగాలను వాటి ప్రారంభదశలోనే కనుగొనటం చాలా ముఖ్యం. ఈ లక్షణం వచ్చే అవకాశం ఉన్నవారు ప్రతిసంవత్సరం ఒకసారి వైద్య పరీక్ష చేయించుకోవలసి ఉంటుంది.

తైరాయిడ్ గ్రంథి అధికంగా పనిచెయ్యటం

ఈ లక్షణాన్ని బి.ఎం.ఆర్. తైరాయిడ్ అన్నే ద్వారా త్వరగా కనుగొని తగిన చికిత్స వెనువెంటనే చేయించటం ద్వారా హృదయంలోను, రక్తనాళాలోను ఏర్పడగల చాలారకాలహాట్పులు అసలు రాకుండా చెయ్యవచ్చును.

సిఫిలిస్‌వల్ల వచ్చే హృద్రోగం

జైనిక సుఖరోగాలు నేటి సామాజిక పరిస్థితి దృష్ట్యా, నాగరికత దృష్ట్యా అధికం అవుతూనే వున్నాయి. సిగ్గు, భయం మొదలైనవాటివల్ల ఈ రోగాలు ఇంకా నిగూఢంగానే ఉండిపోతున్నాయి. చికిత్సా విధానం సరిగా తెలియక పోవటంవల్లగాని, వీలులేక గాని, భయం వల్లగాని సిఫిలిస్‌కి తగిన చికిత్స చాలా కేసులలో లభ్యం కావటంలేదు.

రోగం పూర్తిగా వదులుపయినదీ లేనిదీ రక్త పరీక్ష ద్వారా నిర్ణయించుకోవటం ముఖ్యం.

ఈ రోగాన్ని గురించి జనులకి తెలియచెప్పటం వైద్యుల ముఖ్య కర్తవ్యం. వేశ్యా గృహాలను తనిఖీచెయ్యటం, పట్టాలను కట్టుదిట్టం చెయ్యటం మరికొన్ని విధానాలు. ఈ రోగాన్ని గురించి, దాని వల్ల చాలా సంవత్సరాల తర్వాత ఏర్పడ గల అవాంతరాల గురించి పోస్టర్ల ద్వారా, రేడియో, టి.వి. మొదలయిన సాధనాల ద్వారా జనులకి తెలియచెప్పవలసిన కర్తవ్యం ప్రభుత్వరదివుతుంది.

పుట్టుకతో వచ్చే హృద్రోగాలు

పుట్టుకతోనే హృదయంలో ఏర్పడ గల లోపాలకి ఇదమిద్ధంగా కారణం తెలియదు. గర్భిణీలుగా ఉన్నప్పుడు స్త్రీలకి జర్మన్ మీసిల్సు వచ్చినప్పుడు గాని, మొదటి కొన్ని వారాలలో చాలా పవర్ గల యాంటీ బయాటిక్‌లు వాడటం వల్ల గాని, కొన్ని ఇతర మందుల ప్రభావం (ఉదా॥ థాలిడోమైడ్)వల్ల గాని పుట్టుకతో అంగలోపాలు ఏర్పడే అవకాశం ఉంటుంది. జర్మన్‌మీసిల్సు పుట్టుప్రక్కల ఉన్నప్పుడు గర్భిణీ స్త్రీలకి గామా గ్లాబ్యులిన్ ఇవ్వటం మంచిది. ఆడపిల్లలని చిన్నవయస్సులో ఉన్నప్పుడే ఈ రోగం వచ్చేలా చెయ్యటం గాని, దీనికి తగిన శస్త్రచికిత్స ని తెప్పించి వాడటం గాని ఉత్తమమైన మార్గం అవుతుంది. గర్భిణీ స్త్రీలకు అనవసరంగా మందులు వాడకూడదు.

—డాక్టర్ కె.వెంకటేశ్వరరావు

లేఖలు

పి. జి. కోర్సు ప్రవేశపెట్టాలి!

ఆర్యా, మన రాష్ట్రములో అల్లోపతి, ఆయుర్వేదం వైద్య విధానములలో డిగ్రీ కోర్సు తరువాత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు లున్నాయి. అల్లోపతిలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు యం. డి, యం. యస్., ఆయుర్వేదంలో యం. డి. వున్నాయి. కాని రాష్ట్రములో హోమియోపతి వైద్య విధానములో డిగ్రీకోర్సు (బి. హెచ్. యం. యస్) తరువాత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులేదు. మన రాష్ట్రములో అల్లోపతి వైద్యము తరువాత ప్రాముఖ్యత వున్న వైద్యము హోమియోపతియే. రాష్ట్రములో ఎన్‌కెఫలైటిస్ (మెదడువాపు వ్యాధి), గాస్ట్రోఎన్ట్రైటిస్ (అతిసారవ్యాధి) లాంటి ఎపిడెమిక్ వ్యాధులకు, దీర్ఘవ్యాధులకు హోమియో వైద్యము తప్ప మరొక వైద్యము లేదు. ఇలాంటి ప్రాముఖ్యత వున్న హోమియో వైద్యమునకు పోస్టు గ్రాడ్యుయేషన్ (యం. డి.) కోర్సు లేక పోవడం చాలా శోచనీయం. హోమియోపతిలో డిగ్రీ కోర్సు తరువాత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు (యం. డి)వుంటే, హోమియో వైద్య విద్యార్థులు ఇంకా ఎక్కువ వైద్య విజ్ఞానమును అలవరచుకొని, రాష్ట్రములో హోమియో వైద్య విధానము ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందటానికి అవకాశము కలదు. కావున ఈ విషయమును రాష్ట్ర ప్రభుత్వము వాడ గమనించి, వెంటనే పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సు (యం. డి.) ప్రవేశ పెట్టాలని కోరుచున్నాము.

మువ్వా సాంబశివరావు, ఇతర హోమియోవైద్య విద్యార్థులు, గుడివాడ 521 301

బాగుంటున్నాయి

ఆర్యా, ప్రతి రోజూ ఆకాశవాణి వివిధ భారతిలో ఉదయం గం 7.40ని నుండి గం. 8.00వరకు వినిపిస్తున్న "రంగావలి" మధ్యాహ్నం గం 1.00 నుండి గం॥ 2.00 వరకు వినిపిస్తున్న "మంచాహేగీత్" మరలా మధ్యాహ్నం గం॥ 2.30 ని॥ నుండి గం॥ 3.00 వరకు వినిపించే "మనోరంజన్" అలాగే రాత్రి గం॥ 10.00 నుండి గం॥ 10.30 ని॥ వరకు వినిపించే "వాయాగీత్" ప్రతి శనివారం రాత్రిగం॥ 10.30ని నుండి గం॥ 11.00 వరకు వినిపించే "అవ్‌కేవర్‌మాయిష్" మొదలగు కార్యక్రమాలలో వినిపిస్తున్న హిందీ ఫిల్మ్ సంగీతంఎంతో బాగుంటున్నాయి.

మేరీ థార్లెస్ నలుకుత్తి, మెడికల్ అండ్ హెల్త్‌డిపార్టుమెంట్, అంగలకుదురు పోస్టు అండ్ విలేజి, హరిజనవాడ, తెనాలి మండలం 522211

డైరీఫుల్ ఆఫ్ ప్రేమమందిరం

మెహరాజీ రాజ్యలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

93 అమెకి జారి కలిగింది.

వాడుని దగ్గరికి తీసుకుని సముదాయించాలని బలంగా కోరిక కలిగింది. కాని నిగ్రహించుకుంది.

"రండి. వెడదాం..." అంటూ లేచి నిలబడ్డాడు వాసు.

వచ్చినప్పుడు వున్న పుత్సాహం అతడిలో వెళ్ళేటప్పుడు కనిపించలేదు. దిగులుగా భారంగా నడిచాడు వాసు.

అతడిని అనుసరించింది సరిత.

ఈ విషయాలు గుప్తంగా వుంచకుండా అతడికి చెప్పి అతడి మూడ్ పాడుచేసింది తను! అనుకుంది సరిత. "ఆ రహస్యాల్ని యింతకాలం దాచినట్లుగానే జీవితమంతా తన హృదయంలోనే సమాధిచేసి వుంటే బాగుండిపోయేది." అని గతజలం సేతు బంధనం చేసింది సరిత.

రోడ్డుమీద కొంతదూరం వెళ్ళేసరికి అదో కనిపించింది.

వాసు పిలిచి ఎక్కడికి వెళ్లాలో గుర్తులు చెప్పాడు.

ఇద్దరూ ఆలోచిస్తూ కూర్చున్నారు.

దారిలో యిద్దరూ ఎక్కువ మాట్లాడుకోలేదు.

తుఫాను వచ్చేముందు వుండే ప్రశాంత వాతావరణం వారి నావరించుకుని వుంది.

పైకి అనకపోయినా యిద్దరి మనస్సులూ వ్యాకులపడుతున్నాయి

ఇంటికి వెళ్లేసరికి లక్ష్మీకాంతమ్మ వంటింట్లో పిండివంటల హడావుడిలో వున్నారు.

పెద్ద చేనులో జువారలు మిడిసిల్లుతూ పురిహోర కన్నులు ఎండువుగా వుంది. మరో స్థిలు చేనులో మైసూర్‌పాకు దిళ్ళలు అరుస్తి వున్నాయి ఇంకో స్థిలు పశ్చాంలో చేనిన బొబ్బట్లు దొంతరగా వున్నాయి కూపసళ్ళ బొబ్బట్లు పొత్తి యిస్తూవుంటే సుందరమ్మ పొయ్యిదగ్గర కూర్చుని కాలుస్తోంది

వాసు తిన్నగా సరితని తీసుకుని వంటింట్లోకి వెళ్ళి "అమ్మా సరితగారూ- నేనూ వచ్చేసాం" అన్నాడు

ఆ మాటకు తల్లీకూతుళ్ళు వాళ్ళ మొహాలు వాళ్ళు చూసుకుని అర్థవంతంగా నవ్వుకున్నారు.

వాళ్ల అలా నవ్వుకుంటూండె సరితకి సిగ్గేసింది

"వచ్చావామ్మా - సరితా...!" అంటూ నవ్వుతూ ఎదురించింది సుందరమ్మ. "శ్యామలా...! నిమలా నేనూ చేసుకుంటాం కాని- మువ్వు లేచివెళ్ళి సరితకి కాళ్ళు కాళ్ళు యిచ్చి హాల్లో కూర్చుని కబుర్లు చెప్పుకోండి. ఈ రోజల నిండివంట అయిపోయింది. అదయితే వంటయిపోయి. స్లో. భోజనం వడ్డించేస్తాను." అంది సుందరమ్మ.

"నేనూ కాళ్ళు సాయంచేస్తాను." అంటూ దగ్గరికి రాబోయింది సరిత.

"వద్దమ్మా... పనిగా చేస్తున్నాను. పూజచేసి నైవేద్యం పెట్టాలికదా...!" అంటూ తన దగ్గరికి వచ్చి కూర్చోబోతున్న సరితని వారించింది సుభద్రమ్మ.

మీరెందుకే పుత్కరో... రండి సరితగారూ... హాల్లో కూర్చుందాం..." అంటూ సరిత చెయ్యిపట్టుకుని అవతలికి లాక్కుపోయింది శ్యామల.

వాసు చేవ్‌రిక్లార్డర్ ఆన్ చేసాడు.

"ఏ రీడగ నను దయచూచెదవో యినవంశోత్తమ రామా...!" అంటూ విషాదంగా మృదుమధురంగా గానంచేస్తున్నాడు దాసురశీకృష్ణ.

"రికైండ్ చేసిపెట్టు అన్నయ్యా... మొన్న అమ్మ కొంతవరకు విని అపేసింది." అంది శ్యామల.

"పరవాలేదు. వుంచనీయండి. పాట బాగుంది." అంది సరిత.

ముగ్గురూ చేవ్‌రిక్లార్డర్ వింటూ మధ్యమధ్య కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు.

సుందరమ్మ విరిచేసరికి శ్యామల వెళ్ళి మూడు కప్పులలో కాఫీ డ్రేలో పెట్టుకుని వచ్చింది.

"భోజనాలేళ అవుతూంటే మళ్ళీ ఎందుకండీ కాఫీలు." అంది సరిత.

"కాఫీకేమండీ... ఎన్నిసార్లయినా తాగవచ్చు." చెల్లెలి చేతిలోంచి కప్పు అందుకుంటూ అన్నాడు వాసు.

బదులుగా చిరునవ్వు నవ్వింది సరిత.

వంటింటి విషయాలు గురించి ప్రపంచ రాజకీయాలవరకూ చర్చించుకున్నారు సరిత, శ్యామల.

వాసుకూడా మధ్యమధ్య వాళ్ళ చర్చలో పాల్గొన్నాడు.

వంట పూర్తయి సుందరమ్మ పూజకి ఉపక్రమించింది కాబోలు మంత్రోచ్చాటన వినిపించసాగింది. ఒక అరగంట తరువాత పిమల వచ్చి మంత్రపుష్పానికి అమ్మ రమ్మంటోంది." అని పిలిచింది.

అంతా లేచి చేతులూ కాళ్ళు కడుక్కుని పూజామందిరంలోకి వెళ్ళారు.

నిమల అందరి చేతుల్లోనూ పువ్వులు పెట్టింది.

"లక్ష్మీ కీరసముద్ర రాజ తనయామా..." అంటూ సుందరమ్మ తన్మయత్వంతో శ్రీ సూక్తం చదువుతోంది.

అంతా చేతులు జోడించి నిలబడ్డారు.

(ఇంకా వుంది)

నిత్యభారతం

ఫెయిర్ ఫేకన్
ఫైరింగ్ కేన్
ఫైళ్లు చూస్తున్నారు
ఫైసలా చేసేస్తారు!

నటరాజన్ థక్కర్‌లు
నవనాడులూ చూస్తున్నారు
నక్కజిత్తుల టక్కర్‌ల
నడుం విరగ్గొడతారు!

అనుకొంటున్నారు వీందరో
ఆశపడుతున్నారు మరెందరో
అంతా "హూడ్‌కాకి" ఆటట
అంటున్న వారి మాటేమిటట!

—శ్రీరమేశ

ఉత్తరకాండ

యూ మేరా పతిగారున్నారు

అధికర్ణ 1

స సోమ స్పదమృద్యశ్చ
నియమో దనదస్తథా
వహ్ని శుక్రక్రమశ్చైవ
సూర్యోపై వరుణస్తథా 24
తస్య త్వం బ్రూహి సాదిత్రే!
ప్రజాపాలస్య రాఘవ!
అనాజ్ఞప్తస్తు సాదిత్రే!
ప్రవేష్టుం నేవ్ఛయామ్యహమ్ 25

సత్యజ్ఞుడు, అంతర దృష్టిగల వీరాంహృదయుడు. వదుటేవారిని తన గుణముంచే పంపోపచెట్టదమేకాక వారి యందరి మంచిని గ్రహించి అనంచించే పరిపాలకుడు. అష్టదిక్పాలకులందరు సమగ్రంగా రూపొందిన మహనీయుడు. ఆ ప్రభువు అజ్ఞలేనిదే నేను లోపల అడుగుపెట్టలేను...

అ. న్యరంస్యా స్మిభోధాగః
ప్రవేశే మహాద్యుతిః
నృపాలయం ప్రవిద్యాభ
లక్ష్మణో వాక్య మబ్రవీత్ 26

బ్రూయతాం మమ విజ్ఞాప్యం
కౌసల్యా సందవర్ధన!
యన్మయోక్తం మహాబాహో!
తవ శాసనమం విధో! 27

క్యాపై తే లక్ష్మణే ద్వారి
కాత్యార్థీ సముపాగతః
అక్ష్మణస్య వచ శ్రుత్వా
రామో వచన మబ్రవీత్

సంప్రవేశయవై శీఘ్రం
కార్యార్థీ యోబ్రవీ ద్వారి - 28

తక్కు పరికినది ఏ విధంగానూ ప్రత్యాఖ్యానం చెయ్యడానికి సాధ్యంకానిదై ఉన్నది. లక్ష్మణుడు శ్రద్ధగా విన్నాడు. వెనువెంటనే సభాభవనంలోనికి వెళ్ళాడు. కార్యార్థిగా ఒక వుక్కపుచ్చి ద్వారం వద్ద ఉంది. చెప్పాన్నాను. "ధ మాటగా దావించింది. అని అనగా రామునకు నా మాటగా చెప్పు. లోన ప్రవేశపెట్టు. పనిమీద వచ్చినదానిని ఎవరైనా నేనే. అని అజ్ఞగా అన్నాడు.

ఇది అధికర్ణ- 1

(సశేషం)

వానరసేనకి నాయకుడు!

జనమోర్చ సంస్థానకుడు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ను కార్యదర్శి శ్రీ రామ్‌ధన్‌ను అనుయాయులు శ్రీ అఖిల్ నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మొహమ్మద్‌ఖాన్, శ్రీ విద్యాచరణ్ శుక్లాలను కలిసి కట్టుగాదుయ్యవట్టడానికి అధిష్ఠాన కాంగ్రెస్ (ఐ) వర్గంలో కొంత మంది సభ్యులతో కూడిన వానర సేనను రూపొందించాలని ఉత్తర ప్రదేశ్ ఆజాంఘర్ జిల్లాకి చెందిన పదిమంది కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గులాబ్‌నబి ఆజాద్‌ని కోరుతున్నారు. వీరు తమ కోరికను ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి చేరవేయాలనికూడా అడుగుతున్నారు.

కీ.శే. శ్రీమతి ఇందిరా గాంధీ హయాములో కూడా ఒక వానర సేన ఉండేదని అది సంఘ వ్యతిరేక శక్తులతో పోరాడేదని అలాగే శ్రీ రాజీవ్ గాంధీ హయాములో కూడా వానరసేన ఉండాలని వీరు మరీ పట్టుబడుతున్నారట.

ఒకవేళ వానరసేనను గనుక రూపొందిస్తే దానికి నాయకుడిగా బాగా దిట్టంగా తిట్టగల శ్రీ కల్పనాథ్‌రాయ్ ఉండాలని వీరు అడుగుతుంటే అందుకు శ్రీ రాయ్ ఆనందంగా ఒప్పుకున్నారట. వానరసేన ఎప్పుడు ఎగచెదుతుందో ఏమో మరి!

—నేస్తం



పురోభివృద్ధిలో ఖమ్మంజిల్లా స.. బ్యాంకు

తెలంగాణా ప్రాంతంలో ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతున్నది.

ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు సంబంధించి అధ్యక్షులుగా వున్న శ్రీ పొట్లపల్లి మధుసూధనరావు బ్యాంకు పురోభివృద్ధికి విశేషంగా నిస్వార్థపరంగా పనిచేస్తున్నారు.

ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు 1920 సంవత్సరములో స్థాపించబడి 1958 సంవత్సరములో జిల్లా మొత్తమునకు బ్యాంకింగ్ సౌకర్యము కల్పించబడింది. ఏప్రియల్ 15, 1987 నాటి బ్యాంకు యొక్క బ్యాంకింగ్ సౌకర్యము 38 మండలములకు మాత్రమే విస్తరించబడియున్నది. మిగిలిన భద్రాచలం డివిజన్‌కు సంబంధించిన 8 మండలములు రాజమండ్రి సహకార బ్యాంకు వారి ఆధీనములో ఉండియున్నవి. ఒకే రెవిన్యూ జిల్లాకు ఒకేబ్యాంకు ఉండవలయునన్న ప్రభుత్వ నిర్ణయము ప్రకారం ఏప్రియల్ 15, 1987 రాజమండ్రి సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 8 మండలములు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో విలీనం చేయబడ్డాయి. అందుకు సంబంధించిన ఆస్తులు, అప్పులు బదలాయింపు కార్యక్రమం ప్రకారం జరిగినవి. దీన్ని వారిక వ్యవస్థలో 10 ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు పనిచేయుచున్న సింగిల్ విండో విధానం ప్రకారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో విలీనం చేయబడ్డాయి.

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారి ఆధీనం కు. 414.04 లక్షలు, రిజర్వ్ ఫండ్ ఇతర నిధులు రు.118.02, డిపాజిట్లు రు.764.75 రాష్ట్ర సహకార బ్యాంకు నకు చెల్లించవలసిన బుణాలు 1071.15, ఆంధ్రప్రదేశ్ సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు వారి బుణాలు 1239.23 కాగా మొత్తం అప్పులు రూ. 86.49. 1986-87 సంవత్సరములకు వెంగళరావునగర్‌లోని 9 బ్యాంకులో మరియు ఎర్రుపాలెం శాఖ మరియు చేరి ప్రధాన స్థానాన్ని పొందినది.

రాష్ట్ర ప్రభుత్వం చక్కని పద్ధతిగా 5 శాతం రిబేటును ప్రకటించిన సదుపాయాన్ని జిల్లాలోని 39,085 మంది రైతులు సహకార సంఘాల ద్వారా వినియోగించుకొన్నారు.

వ్యవసాయ సహకార పరపతి సంఘాల పునర్వ్యవస్థీకరణ

1976 సంవత్సరంలో ప్రభుత్వం వారు తీసుకొనిన కార్యక్రమాన్ననుసరించి, బ్యాంకు పరిధిలోగల 45 ప్రాథమిక సహకార పరపతి సంఘాలను 252 పటిష్ట వంతమైన సంఘాలుగా పునర్ వ్యవస్థీకరణ చేయుట జరిగింది. భద్రాచలం డివిజన్ విలీనం తదుపరి 303 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలున్నవి. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశం మేరకు పునర్ వ్యవస్థీకరణ జరిగి 205 సంఘాలుగా ఏర్పడ్డాయి.

ఖమ్మం జిల్లాలో 152 కిలోమీటర్ల పొడవున ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాల్వల ద్వారా ఆయా ప్రాంతములు రైతులకు నీటి సౌకర్యం కల్పించుట జరిగింది. ఆయా ప్రాంత వ్యవసాయదారులకు 205 సహకార పరపతి సంఘాల ద్వారా జిల్లా మంచి బ్యాంకుల ద్వారా బుణ సౌకర్యాలు కల్పించబడుచున్నవి.

సింగిల్ విండో విధానం అమలు తదుపరి 1987 మార్చి నెలాఖరులో సుమారు రు. 840.30 లక్షల స్వల్ప కాలిక బుణాల క్రింద, రు. 21.42 లక్షలు దీర్ఘకాలిక బుణాలు బట్వాడా చేయటం జరిగింది. ఇది బ్యాంకు చరిత్రలో మొదటిసారిగా జరిగిన కార్యక్రమం.

శాఖల విస్తరణ

ప్రస్తుతం జిల్లా కేంద్ర సహకార బ్యాంకునకు 22 స్వల్పకాలిక శాఖలు, 10 దీర్ఘకాలిక శాఖలు కలవు. వీటిలో ఒక్క పల్లెటి శాఖ మాత్రమే మండల కేంద్రములో లేదు. మిగిలిన మండల కేంద్రములో మరియు మిగిలిన మండల కేంద్రములో కూడా బ్యాంకు శాఖలు ప్రారంభించుట ఉద్దేశ్యము కలదని కేంద్రబ్యాంకు అధ్యక్షులు శ్రీ పొట్లపల్లి మధుసూధనరావు అన్నారు.

గోదాముల నిర్మాణము

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోగల 98 మండలాలకు గోదాముల నిర్మాణమునకు ప్రణాళిక బ్యాంకు, రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరుచేయగా, రాష్ట్ర సహకార బ్యాంకువారి నిర్వహణలో చేపట్టి 69 గోదాములు సంఘ కార్యాలయము, కార్యదర్శి నివాసంలోనూ పూర్తయ్యాయి. అన్నీ 23 గోదాముల నిర్మాణం పూర్తయి సంఘాలకు అప్పగించబడినవి. 6 గోదాములు నిర్మాణ దశలో ఉన్నవి. ప్రస్తుతం 26 గోదాములో రైతుల అవసరముం మేరకు వివిధ రకాల పంటలను నిల్వయుంచి సకాలంలో సమర్థం అందజేయుటకు ఏర్పాటుచేయుట జరిగిందని శ్రీ పొట్ల మధుసూదనరావు తెలిపారు.

ఇనియమునగల గోదాముల నిర్మాణం పూర్తయిన సంఘాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేపట్టవలసిందిగా ఆయా సంఘాలను కోరాము. ప్రస్తుతం 26 సంఘాలు నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వహిస్తున్నాయి.

మిగిలిన సంఘములను కూడా ఆర్థిక వనరులను సమకూర్చుకొని నిత్యావసర వస్తువుల పంపిణీ చేపట్ట వలసిందిగా సంఘ అధ్యక్షులను కోరాము. 9 మండల కేంద్రములో గల సంఘములో అనగా, తిరుమలాయపాలెం, మధిర గొంద, కారేపల్లి, గార్ల, దమ్మాయగూడెం, బోనకల్ మరియు వేంసూరు సంఘములు సెప్టెంబర్ 1వ తేదీ నుండి నిత్యావసర వస్తువులను అ. మండల పరిధిలోగల గ్రామములకు పంపిణీ చేయుటకు ప్రభుత్వం అనుమతించింది. సంఘ సభ్యులందరూ పాడుపడు పోతున్నందుకు అర్థిక పరిస్థితిలోగల సంఘాలలో డిపాజిట్ వాంటకు సౌకర్యం కల్పించుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి. ఈ విధమైన వ్యాపారం చేయుటకు కాబడిన సంఘములకు రాష్ట్రసహకార బ్యాంకు నుండి సబ్సిడీ పొందు అవకాశం కలదని అన్నారు.

తగిన పనిదినములను చేపట్టి వారి సంఘాలను అభివృద్ధి పరచుటకు చర్యలు తైకొని ఎకరానికి బుణ పంపిణీ విధానము యొక్క లక్ష్యసిద్ధి పూర్తిచేసి దాని ఫలితములను సభ్యులు పూర్తిగా అనుభవించుటకు రోడ్డుపడ వలసినదిగాను, రాష్ట్రప్రభుత్వ ఆశయాలను, లక్ష్యాలను తమ వ్యక్తిగత లక్ష్యముగా భావించి గ్రామీణ ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి సహకరించవలసిందిగా శ్రీ పొట్లపల్లి మధుసూదనరావు విజ్ఞప్తి చేశారు.

సహకార చట్టం ప్రకారం సహకార సంవత్సరం ముగిసిన 6 మాసాల పరిమితిలోగా సంఘం వార్షిక లెక్కలు తయారుచేయించి ఆడిట్ విభాగానికి నిర్ణీత వ్యవధిలో సమర్పించినట్లయితే పాంకవర్గం రద్దుకాబడును. 6 నెలలో పూర్తికాని యెడల కారణములు ఏవైనా వున్నచో వాటిని వ్రాతపూర్వకముగా జిల్లా సహకార ఆడిటరు గారికి తెలియపరచిన యెడల మరియొక 6 నెలల వరకు పొడిగించవచ్చునని చట్టంలో నిర్దేశించబడినదని శ్రీ పొట్ల తెలిపారు.

వేద ప్రజల ఆర్థిక ఉన్నతికి సంఘ అధ్యక్షులుగా ప్రణాళిక ప్రకారం కార్యక్రమమును చేపట్టి సంఘ పురోభివృద్ధికి రోడ్డుపడవలసినదిగా అధ్యక్షులు శ్రీ పి. మధుసూదనరావు కోరారు.

-భవానీసింగ్

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ పొట్ల మధుసూధనరావు

"లేచింది మహిళాలోకం" ప్రారంభోత్సవ సందర్భంలో క్లాప్ యిస్తున్న ద్వారకా గిడుగు ఫిల్మ్స్ అధినేత వి. వెంకట్రావు

'లేచింది మహిళాలోకం'

భారతీ మూవీ క్రియేషన్స్ పతాకంపై 25వ చిత్రం నిర్మాత రోట వెంకట నాగేశ్వరరావు రోట రామ్మోహనరావు దర్శకత్వంలో తమ్మారెడ్డి భరద్వాజ చిత్రం "లేచింది మహిళాలోకం" చిత్రం షూటింగ్ 28వ తేదీన పొన్నూరు పట్టణంలో జడ్.పి.హైస్కూల్ ఆవరణలో దాదాపు పదివేల మంది పురప్రముఖుల సమక్షములో జరిగింది.

ముహూర్తపు షాట్‌కి స్వర్ణాంధ్ర మహిళా కళాశాల ప్రిన్సిపాల్ వి. పద్మాక్షి చేయగా క్లాప్ ద్వారకా తిరుమల పిక్చర్స్ అధినేత వి. వెంకట్రావు గారు యిచ్చారు. రారమ్మా చెల్లెమ్మా ఫిల్మ్‌లో చేశారు. ఆమె మరో షాట్‌లో దేశభక్తుడు పాత్రధారికి "శివపార్వతిగా మారిన యింటికే పరిమితం కాదు ఆడది. అవసరమైతే కదన రంగానికి కూడా వెనుకాడని సబల అని నిరూపించింది. గత చరిత్ర- వీర నారీమణులైన రాణీ పద్మిని, రాణీ రంగమ్మ, ఝాన్సీ లక్ష్మీబాయి యిలా" అని ఆవేశంగా చెప్పారు. ఆ... స్కూలు వాతావరణం చప్పట్ల ప్రతిధ్వనితో మారుమ్రోగింది.

కథ గురించి దర్శకుడు రామ్మోహనరావు వివరిస్తూ... "ఈ లెక్చరర్ పాత్ర ఒక మధ్య తరగతి వ్యక్తి. డాక్టర్ భారతి పెళ్ళి అగిపోయే సందర్భంలో తన మీద ఆధారపడిన కుటుంబం కోసం తన పెళ్ళి త్యాగం చేసి, పిల్లలందరికీ మేలు కలుగునట్లుగా పొలిటికల్ స్టంట్స్ ప్రతిపాదన లున్నట్లు స్థానికీకరణ, డాక్యుమెంటేషన్ జరగాలి కాలేదన్నారు.

మూడవ పెంపకం పథకానికి 20 మందికిగాను 12 మంది వచ్చినట్లు, లబ్ధిదారులకు రు. 7 వేలు ఆర్థిక సహాయం కలుగుతుందన్నారు. ఈ పథకం మొత్తం విలువ రు. 1,40,000 యస్.పి. అక్షను ప్లాను క్రింద 4 ఎకరాలలో సామాజిక అడవుల పెంపకంకుగాను మొక్కలు నాటడం జరిగింది. 1987-88కి గాను టి.సి. అక్షనుప్లాను క్రింద 14 సామూహిక వ్యవసాయ బావుల నిమిత్తం రు. 1,84,000 అంచనాతో ప్రతిపాదనలు తయారైనట్లు చెప్పారు. మండలంలో ఐయోగ్యాను ప్లాంటు నిమిత్తం 3 దరఖాస్తులు ఎంపిక చేసినట్లు తెలిపారు.

టి.టి.పి.యల్.యల్.సి. క్రింద కల్లుకుంట నుండి కంబళదిన్నె వరకు అధిక వర్షాల వలన పంట భూములు కోత పడినట్లు కాలువలు రిపేరు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. అధిక వర్షాల వలన చిన్నతుంబళం చెరువు క్రింద వెయ్యి ఎకరాలలో వరి పంట నాశనమైనదని, మిగిలిన పంటకు దోమ కాటు ఉందని రైతులు అన్నారు. అధిక వర్షాల వలన మండలంలో పొద్దుతిరుగుడు పువ్వు 60-80 శాతం నష్టమైనదని, పూవులో నీరు నిలిచి నల్లగామారి చెడిపోయినట్లు తెలిపారు. సస్యరక్షణ మందులు వాడినా ప్రయోజనం లేకపోయిందని రైతులు ఆందోళనచెందుతున్నారు. (కం)

సినిమా వార్తలు

"తన చిత్రంలో దాసుగారు, బ్రహ్మానందం, లక్ష్మీనాయుడు, శివప్రసాద్, తులసీదళ కార్తీక్, నిళగల్, తిల్లుముల్లుపాండ్, కమల్ కిషోర్, రమేష్‌స్వామి, సీనియర్ పత్రికా హనుమయ్య, మైలవరపు నాథ్, సత్యనారాయణ, శ్రీప్రసాద్, సాంబశివరావు, రాజేంద్రప్రసాద్, రమాదేవి ప్రభృతులు ముఖ్యపాత్రధారులు.

సాంకేతిక బృందం రోట రామ్మోహనరావు, ఎ. చణ్ముగం స్థానాంధి, యం. సుందరం, గణేష్ లయ్యర్ తె పార్వతి సంగమేశ్వర్, కంఠాం రామారావు ప్రభృతులు.

ఈ రంగుల చిత్రానికి సంగీతం తుమ్మలపల్లి రామసత్యనారాయణ ప్రొడక్షన్ కారకాం యోగేష్, లక్ష్మీరెడ్డి

-శ్రీనివాస్

ఖమ్మంజిల్లాగుర్లో జామియా మసీదులో సిండికేట్ బ్యాంకు నిర్వహించిన బుణగ్రహీతల జాగృతీకరణ సమావేశంలో ముస్లిం మత గురువులు శ్రీ సయ్యద్ సాహెబ్ జానీభాష్రి పాల్గొన్న దృశ్యం.

బుణగ్రహీతలజాగృతీకరణ

ఖమ్మంజిల్లాగుర్లు, నవంబరు 8 : బ్యాంకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషను అల్ప సంఖ్యాక వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేయుటం హర్షదాయకమని, రాయలసీమలో ప్రస్తుతము నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా మార్జిన్ మనీ మీద వడ్డీభారాన్ని మాఫీ చేయడుగానీ లేక తగ్గించడం గానీ జరగాలనీ, అలాగే బయట స్కీముల లో మూడిరాల అప్పుదారులకు సబ్సిడీ పెరుపాటుం కూడా కలిగించాలని జామియా మసీదులో ఖమ్మంజిల్లాగుర్లు సిండికేట్ బ్యాంకు ఆధ్వర్యంలో 27 న నిర్వహించిన అల్ప సంఖ్యాక వర్గాల బుణగ్రహీతల జాగృతీకరణ సమావేశంలో ముస్లిం మత గురువులు శ్రీ సయ్యద్ సాహెబ్ జానీ భాష్రి తెలియజేశారు. ఇచ్చిన బుణాలను అప్పుదారులు సద్వినియోగం చేసుకుని తిరిగి చెల్లించాలని ఆయన సూచించారు.

సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీం, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ సాదిక్ అలీ మాట్లాడుతూ గత సంవత్సరం కరవుజిల్లాలో 350 మంది అల్ప సంఖ్యాక వర్గాల వారికి 4 లక్షల రూపాయల మేరకు మార్జిన్ మనీ పంపిణీ చేసినట్లు యీ సంవత్సరం 650 మందికి 8 లక్షల రూపాయల మేరకు మార్జిన్‌మనీ యివ్వడానికి నిర్ణయించుకున్నట్లు తెలియజేశారు.

వివిధ ప్రభుత్వాల క్రింద మైనారిటీస్ అభ్యర్థులు 120 మందికి 5 లక్షల 86 వేల రూపాయల మేరకు తమ కాళ్ళ ఆర్థిక సహాయం అందజేసిందని, దారి ప్రక్క నిర్మాణం, స్థలాయం ఉపాధి కల్పన పథకాల ద్వారా 52 మంది అభ్యర్థులకు 3 లక్షల 74 వేల రూపాయల మేరకు బుణాలు ఇవ్వడం జరిగిందని సిండికేట్ బ్యాంక్ మేనేజరు శ్రీ ఎ. దాలయం ద్రారెడ్డి తెలియజేశారు. డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు డాక్టర్ వి. శ్రీనివాసులు ప్రసంగించారు.

యస్.ఎఫ్.ఐ. ధర్నా

అదోని, నవంబరు 8 : రాష్ట్ర యస్.యఫ్.ఐ. విభాగపు మేరకు యస్.సి.బి.సి. హాస్టలు విద్యార్థులు సుమారు 200 మంది కోసిగి మండల కేంద్రమందు 28వ తేది ధర్నా జరిపారు. హైస్కూలు హాస్టలు విద్యార్థులకు రు. 100 నుండి రు. 200, కాలేజి విద్యార్థులకు రు.150 నుండి రు.250 పెంచాలని, హాస్టళ్ళకు స్వంత భవనాలు నిర్మించాలని, ప్రతి నెల విద్యార్థులకు మెడికల్ చెకప్ నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వాలని, సబ్బు సూనెలకు రు. 8 నుండి రు. 15 పెంచాలని, పాఠ్యపుస్తకాలు సకాలంలో పంపిణీ చేయాలని నినాదాలతో కోసిగ యం.ఆర్.వో.కు మెమొరాండం సమర్పించారు.

కోసిగికి సుమారు 7కి.మీ దూరానగం దొడ్డి బెళగల్ గ్రామం అప్పర్ ప్రైమరీ హైస్కూలు అవరణ యందు, చుట్టుప్రక్కల సుమారు 500 మొక్కలు నాటారు. ప్రదానోపాధ్యాయులు శ్రీ యస్. నెదలయ్య, ఉపాధ్యాయులు, కోసిగి మండల యస్.యఫ్.ఐ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. బాబూరావు, ఆలూరు తాలూకా సహాయకార్యదర్శి శ్రీ యు. నగప్ప మొక్కలు నాటారు.

పెద్దకడబూరుమండలఅభివృద్ధి పనులు

ఆదోని, నవంబరు 8: పెద్దకడబూరు మండలంలో 1985-86కు గాను 11, 86-87కు గాను 10 సామూహిక బావులు పని చురుకుగా సాగుతూన్నట్లు 28వ తేది జరిగిన మండల సమావేశంలో యం.డి.వో. శ్రీ శివ శేషవరెడ్డి చెప్పారు. సర్వసభ్య సమావేశానికి మండల ప్రత్యేక పరిషత్తు అధ్యక్షులు శ్రీ మతి శకుంతమ్మ అధ్యక్షత వహించారు.

ఐ.ఆర్.డి.పి. క్రింద 134 దరఖాస్తులలో వ్యవసాయానికి చెందినవి 75, పశుసంవర్ధక శాఖకు చెందినవి 10, ఐ.యస్.పి. సెక్టరుకు చెందినవి 49 అని, సబ్సిడీ మొత్తం ఇంక విడుదల చేయలేదని తెలిపారు. ఐ.ఆర్.డి.పి. రెండవ దశకు 18 దరఖాస్తులు ప్రతిపాదించగా, అందులో 5కు సబ్సిడీ వచ్చినట్లు, మార్జిన్ మనీ ఇంకా విడుదల చేయలేదన్నారు. మిగిలిన 13కు మార్జిన్ మనీ, సబ్సిడీ రాలేదన్నారు.

యస్.సి. సెక్షను ప్లాను క్రింద టాల్వాడిలో 4, తంబళదిన్నెలో ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుంది.

పెద్దకడబూరు, రంగాపురం, తారాపురం, కల్లుకుంట వ్యవసాయరంగాన్కి బ్యాంకు బుణాలు అందలేదు. అందుకు కారణం బ్యాంకుకు ఆ గ్రామస్తులు బుణాలు తిరిగిచెల్లింపలేదన్నాడు. పాస్కా క్రింద సామూహిక వ్యవసాయ బావులకుగాను 15 దరఖాస్తులు ఎంపిక చేయడం జరిగింది. అయితే మార్జిన్ మనీ, సబ్సిడీ ఇంకా రాలేనని తెలిపారు.

బరీప్‌పంట కాలానికి 109 విడుదలు పంపిణీచేసినట్లు తెలిపారు. యస్.సి.అక్షను ప్లాను క్రింద బసలదొడ్డి, చిన్న తుంబళం గ్రామాలనుంచి వచ్చిన దరఖాస్తులు సంయుక్తంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

పెద్దకడబూరుగ్రామంలో 20మంది యస్.సి. తుడుందాలవారికి మేలు కలుగునట్లుగా పౌల్ట్రీఫార్మ్స్‌కు ప్రతిపాదన లున్నట్లు స్థానికీకరణ, డాక్యుమెంటేషను జరగాలి కాలేదన్నారు.

మూడవ పెంపకం పథకానికి 20 మందికిగాను 12 మంది వచ్చినట్లు, లబ్ధిదారులకు రు. 7 వేలు ఆర్థిక సహాయం కలుగుతుందన్నారు. ఈ పథకం మొత్తం విలువ రు. 1,40,000 యస్.పి. అక్షను ప్లాను క్రింద 4 ఎకరాలలో సామాజిక అడవుల పెంపకంకుగాను మొక్కలు నాటడం జరిగింది. 1987-88కి గాను టి.సి. అక్షనుప్లాను క్రింద 14 సామూహిక వ్యవసాయ బావుల నిమిత్తం రు. 1,84,000 అంచనాతో ప్రతిపాదనలు తయారైనట్లు చెప్పారు. మండలంలో ఐయోగ్యాను ప్లాంటు నిమిత్తం 3 దరఖాస్తులు ఎంపిక చేసినట్లు తెలిపారు.

టి.టి.పి.యల్.యల్.సి. క్రింద కల్లుకుంట నుండి కంబళదిన్నె వరకు అధిక వర్షాల వలన పంట భూములు కోత పడినట్లు కాలువలు రిపేరు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. అధిక వర్షాల వలన మండలంలో పొద్దుతిరుగుడు పువ్వు 60-80 శాతం నష్టమైనదని, పూవులో నీరు నిలిచి నల్లగామారి చెడిపోయినట్లు తెలిపారు. సస్యరక్షణ మందులు వాడినా ప్రయోజనం లేకపోయిందని రైతులు ఆందోళనచెందుతున్నారు. (కం)

సన్‌ఫ్లవర్ పంట నాశనం

ఆదోని, నవంబరు 8 : కౌతాళం మండలంలో సాధారణంగా 91 మి.మి వర్షం వచ్చేది. కాని ఈసారి 284 మి. మి వర్షంవలన ఆదోని మండలంలో ఎక్కడలేని వర్షం కౌతాళం మండలం పట్టినట్లు తెలిసింది. ఈ అధిక వర్షమంతా సుమారు 9 రోజులలో కురవడం జరిగింది. దాని ఫలితంగా నీటి పరిస్థితి మెరుగైంది. కాని పంటలకు విపరీతమైన నష్టం కలిగింది. కౌతాళం మండలంలోని సుమారు 10 వేల ఎకరాలలోని పొద్దుతిరుగుడు పంట అధిక వర్షంవలన దెబ్బతినింది. కాని జూన్- జూలై నెలలో వేసిన పంట సంతృప్తికరంగా ఉంది. ఆగస్టు - సెప్టెంబరు నెలలో వేసిన పంట అంతంతమాటుకే పశువులకు మేతకుగాను పొలంలో వుండే పొద్దుతిరుగుడు పువ్వును కొలగించి తొన్న, గోదుమ, కొర్ర, దనియాలు వేయడం జరిగింది. నల్లరేగడి భూములలోని తడి, మైగా అధిక వర్షం వలన పువ్వులో నీరు నిండి కుళ్ళిపోయినట్లు తెలిసింది. సెప్టెంబరు, అక్టోబరు నెలలో వేసిన పంట సగానికి సగం దిగుబడి రావచ్చునని అంచనా. కేంద్ర పథకమైన వో.పి.టి.పి. క్రింద 50 శాతంతో సస్యరక్షణ మందులు రైతులకు సరఫరా చేసినట్లు కౌతాళం యం.డి.వో. శ్రీ రవి శంకర్ తెలిపారు.

తొన్న, వరి, పత్తి పంటలకు మాత్రం పంటల భీమా పథకం వుంది, కాంసన్ ఫ్లవర్‌కు జాబితాలో చేర్చడం జరుగలేదు.

ధారవ విద్యార్థి ఫెడరేషను రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఆదోని సాంఘిక సంక్షేమ హాస్టలు విద్యార్థులు అక్టోబరు 29 తేది అసిస్టెంటు సీనియర్ సివిల్ ఆఫీసు కార్యాలయం వద్ద ధర్నా జరిపారు. కాలేజి విద్యార్థులకు రు. 150 నుండి 250 వరకు, హైస్కూలు విద్యార్థులకు రు. 100 నుండి రు. 200 పెంచాలని, కాస్మెటిక్ ఛార్జీలు రు. 8 నుంచి రు. 15కు పెంచాలని, ఆదోని ప్రభుత్వ సంక్షేమ హాస్టలునందు నీటి కొరత తీర్చాలని, కాలేజి బి.సి. హాస్టలు వార్డును తొలగించాలని, స్వంతభవనాలు ఏర్పాటు చేయాలని, ఈ.బి.సి. స్కాలర్‌షిప్పులు వెంటనే మంజూరు చేయాలని, అదనంగా ఎం.బి.సి. హాస్టల్స్ ప్రారంభించాలని మెమొరాండం సమర్పించారు.

గత నెల 18తేది రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10వేల మంది హాస్టలు విద్యార్థులు హైదరాబాద్‌లో ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించబడినాయి. తర్వాత జరిగిన చర్చలలో రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించుటకు హామీ ఇచ్చింది. కాని ఇంతవరకు ఏ విధమైన చర్య తీసుకోనందున ఆందోళన ప్రారంభించినట్లు, ప్రభుత్వం కోర్కెలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థులు ఆందోళనచర్యలు చేయడం జరుగుచుందని యస్.యఫ్.ఐ. కార్యకర్తలు తెలిపారు. (కం)

భూమి, ఇంటి పట్టాల పంపిణీ

ఆదోని, నవంబరు 8 : ఆదోని డివిజనులోని చిప్పగిరి మండలంలో 93.78 ఎకరాల భూమిని 91 మందికి, 31-52 ఎకరాలను మరో 32 మందికి నేసుకల్లు, ఒప్పగిరి గ్రామాల వారికి పంపిణీ చేసినట్లు ఒప్పగిరి యం.ఆర్.వో శ్రీ వి. యల్. చెన్నకేశవరావు తెలిపారు.

18-17 ఎకరాలను 251 మందికి ఇండ్ల పట్టాలుగా ఇచ్చుటకు ప్రతిపాదనలున్నట్లు తెలిపారు. జెర్రోనా గ్రామంలో 3.82 ఎకరాలు 76 మందికి, ఇంటన హోసు గ్రామంలో 4 ఎకరాలు 80 మందికి చిప్పగిరి గ్రామంలో 3 ఎకరాలు 59 మందికి, దేవకల్లు గ్రామంలో 7.35 ఎకరాలు 36 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

జాతీయ పునరంకిత దినోత్సవాల సందర్భంగా కడపలో వివిధ విద్యాలయాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు దీపోద్దీపం నిర్వహించిన దృశ్యం

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. కార్తీకమాస శు. నవమి సోమవారం.

1987 వ సం. నవంబరు 9 సోమవారం శు. నవమి రా. 12.05, మృగ : ప. 3.21, వర్జ్యం : రా. 12.32 మొదలు 2-17వరకు.

1987వ సం. నవంబరు 10: మంగళవారం శు. దశమి: రా.1.58 అర్ధరాత్రి సా. : 5.34 వర్జ్యం: లేదు.

9-11-1987 సోమవారం శకసం.1909- కార్తీకం- 17

దినఫలం

మేషం: అనుకూల దినం. అధిక అవసరమున్నది. ఉత్సాహంగా ఒకానొక వ్యాపార వ్యవహారం సాధనకూలం. రాజకీయ వ్యక్తులకు అనుకూలం, గ్రహింపండి.

వృషభం: గృహానందం, ఆర్థికంగా అనుకూలం. పొరపాటున అప్పుల అప్పులు పడుట జరిగినా అవి త్వరితమై. ఇతరులైనా రాండర నిలో యిబ్బందులు తెచ్చుకోవద్దు.

మిథునం: ఇంట శుభం జరుగు సమయం. మాటకు అధిక గౌరవం చేకూరుచుంది. రాజకీయంగా మేలైన దినం. స్థిరంగా ఉన్న గృహమందు కొందరకు మార్పు రావచ్చు. అదాయ మున్నది, అధిక వ్యయం కూడా కద్దు.

కర్కాటకం: సుఖ శాంతి ఉన్నాయి. రాజకీయంగా మేలైనదినం. చిత్ర రంగానుకూలత గల దినం. పెద్దల అనుభవారికి అస్కారమైన దినం.

సింహం: రాజకీయంగా మేలైన దినం. వాహన నేరకరణకు అనుకూలం అష్ట శ్రమపడ్డా సహాయం చేయనున్నాడు అధిక వ్యయమున్నది, గ్రహింపండి.

కన్య: రాజకీయంగా మేలైన దినం. మాటకు అధిక గౌరవం, యింట్లో శుభం జరుగవచ్చు. దూర ప్రాంతం వెళ్ళిన వారు అనుకోకుండా ఇల్లు చేరుతారు.

తుల: చిత్రరంగానుకూలం. లాభదాయకం. సుఖ శాంతులకు లోపం లేదు. అన్ని రంగాలలో అనుకూలమే. ఆలయ సిద్ధికి అనుకూలం.

వృశ్చికం: రాజకీయంగా మేలైన దినం. స్థిరంగా ఉన్న గృహమందు కొందరకు మార్పు రావచ్చు. అదాయ మున్నది, అధిక వ్యయం కూడా కద్దు.

ధనుస్సు: మాట మంచితనంచేత నలుగురును కూడగట్టుకొంటారు. సర్వరంగాలలో విజయం చేకూరుచుంది. సభా మర్యాద ఉన్నది, పత్రికా గౌరవమున్నది.

మకరం: మాటకు విలువ పెరుగుతుంది. సర్వ సంపదలనే పేరు తెచ్చుకొంటారు. ప్రతి విధంగను కలసి కొంటారు. సర్వానుకూల సమయం. వస్తు నేరకరణకు అవకాశం.

కుంభం: రాజకీయంగా మేలైన సమయం. ఇంట శుభం జరుగవచ్చు. సుఖానుకూలం మీకు చేకూరగల దినం. మీ వ్యాపారవస్తువులు "నల్ల"రంగువారు అయిన మేలే కాదిస్తుంది.

మీనం: విద్యా విషయంగా పెంపుగల సమయం. సభా మర్యాదకు అస్కారం, స్థిర పంపదన సూచిన అనుకూల పర్చుకుంటారు. అధిక గౌరవం లభ్యమయ్యే దినం. ఉత్సాహ ఫలదాయకం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన
ఫారం . 5ఎ

ప్రభుత్వ మెమో నెం. 1904/ఎల్ ఎ ఆర్. (1)/87.1
తేది : 17-10-1987

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 13 03 ఎకరాల విస్తీర్ణత గల భూమి ప్రయోజన కార్యాలకు అంటే తేదీ 31 కి.మీ. 29.000 నుండి 31 000 వరకు కాలువ కాలువ నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టములోని 3 సబ్‌సెక్షన్ 7వ విభాగము క్రింద కలెక్టర్ కర్తవ్యములను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, భూసేకరణ విభాగము హుజూరాబాద్‌ను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులు జారీచేయవలసినదిగా ఆదేశించవలసియుందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములోని 6వ విభాగము క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1)(2)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టములోని 9వ విభాగపు (1)వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకొనవలసినదని కూడా ఆదేశించియున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ విభాగము, హుజూరాబాద్ కార్యాలయములో వుంచబడినది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

గ్రామములు : రాయపర్తి మరియు వెంకటాపూర్ మండలము: పర్కాల
జిల్లా: వరంగల్
(కి.మీ. 29.000 నుండి 31.000 వరకు)

సర్వే నెం.	బుష్కి/ తరి	పట్టా/ ప్రభుత్వ భూమి	పట్టాదారు లేక అనుభవదారు పేరు	కట్టడములు మొదలగునవి	విస్తీర్ణము	సాగు/ బంజరు భూమి
			రాయపర్తి గ్రామము			
949	బుష్కి	పట్టా	సదానందరావు రవీందర్‌రావు వీలం సుగుణ		– 0–34	సాగు భూమి
950	..	..	కటుకూరి వీరేశలింగము బుచ్చి వీరయ్య రాజమౌళి మాస్కందయ్య, శ్రీ శివానందం, కటుకూరి శ్రీమన్నారాయణ పాండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వల్లా పాండారెడ్డి		– 0–24	..
951	..	..	వల్లా పాయిరెడ్డి వల్లా పాండారెడ్డి రాజేశ్వర్, అదిరెడ్డి		– 0–38	..
952	..	..	వల్లా పాపారెడ్డి వల్లా సర్వారెడ్డి దేవేందర్‌రెడ్డి ..		– 0–10	..
958	..	.	వల్లపుల్ల వీరమ్మ యెర్రం కనకయ్య రాజిరెడ్డి, వర్సిరెడ్డి సర్వారెడ్డి రామయ్య సమ్మయ్య దబ్బిరెడ్డి, యెర్రం కనకయ్య, నర్సయ్య, యెర్రం ప్రమీల, రవీందర్‌రెడ్డి .. యెర్రం సమ్మయ్య		– 2–12	.
35	..	.	వుత్స పోచాలు కటుకూరి యెర్రం సౌందరయ్య, కర్ణయ్య కటుకూరి లింగయ్య, ఏర్ర యాదగిరి రాజయ్య, యాసా సౌందరయ్య		– 0–06	..
			మొత్తం		5–03	ఎకరములు
			వెంకటాపూర్ గ్రామము			
265	బుష్కి	పట్టా	చిన్న సర్వయ్య పాపయ్య వెంకట్ రావు సర్వయ్య ముకుందం సిద్ధాంతం శ్రీనివాసరావు, కంచ దుర్గయ్య పెద్ద పాపయ్య, , సర్వయ్య వెంకట్ రావు, పెద్ది పాపయ్య		– 0–23	సాగు భూమి
266	..	..	సర్వయ్య పాపయ్య, పెద్ద వెంకటయ్య, చిన్న వెంకటయ్య శ్రీనివాసరావు, పదయ్య		– 0–09	.
249	..	..	ఏ. లింగయ్య, ఏ వెంకటయ్య యెర్రం విమలమ్మ, ఏ మహాలరావు, లింగారావు రాజయ్య, రాజేశ్వర్‌రావు, వెంకటరావు		– 0–34	.
264	..	.	యస్ ఉప్పమ్మ వంగయ్య నారాయణ, దుగినాల పాపయ్య, శ్రీ నివాసరావు చిన్న పాపయ్య		– 0–39	..
253	..	..	దుగినాల సర్వయ్య, దుగినాల లింగయ్య, పదయ్య, చిక్క వెంకట్ రావు		– 0–13	.
262	.	.	దుగినాల సర్వయ్య, పాపయ్య, వెంకట్ రావు, రాజయ్య, లింగయ్య, వెంకట్ పాపయ్య, పదయ్య వ. అగయ్య		– 0–01	.
254	..	..	ముకుందం, దుగినాల రాజయ్య దుగినాల పాపయ్య, లింగయ్య, చిన్న పాపయ్య, పదయ్య, వెంకట్ రావు		– 0–23	..
257	..	..	హనుమంతు, రామయ్య, ఉప్పయ్య యస్. ముత్తయ్య, వీరయ్య, యస్ అగయ్య, సురినేని వెంకటేశ్వర్‌రావు డి. రాజయ్య, లింగయ్య, సుబ్బారావు స్వామిరావు, సురినేని పద్మనాభం వీరయ్య, హనుమంతు, రామయ్య, సురినేని రాజేశ్వర్‌రావు, ఈ సీ భూమయ్య, రామయ్య		– 1–21	
298	..	.	ముసిగాల గోపాల్‌రావు యస లింగయ్య ముసిగాల సమ్మారావు వెంకటేశ్వర్, ముత్యం రావు రాజేశ్వర్ రావు, విద్యా సాగర్ రావు వంగరి రావు		– 1–12	
248	..	..	యెర్రం పల్లయ్య, పాపయ్య వెంకటి విజయలక్ష్మి, బగ్గారెడ్డి అ వి కె జి జయలక్ష్మి		– 0–01	..
263	.	.	పాపయ్య వంగరావు, కర్ణయ్య, దుగ్గిరాల ముకుందం వ క య్య వ, అ గ య్య డి వెంకటేశ్వర్, డి పాపయ్య,		– 0–19	..
256	.	..	పోలుగాని వీరయ్య, పో ఉ సా కి రాజయ్య, వ అగయ్య రాజేశ్వర్		– 0–05	..
					8–00	
			మొత్తం		13–03	ఎకరములు

మిర్జా ఫజలుల్లాబేగ్
ప్రత్యేక ఉప కలెక్టరు,
భూసేకరణ విభాగము, హుజూరాబాద్

తెలుగుసమాచారం Ro No 15 84/WRG/Adl/C2/87

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press Hyderabad - 29 Hyderabad Acting Editor : C. V Rajagopal Rao, Chief Editor S Radhakrishna.
Phones 68092, 68037

పెయిర్‌పాక్స్ కేసులో సంప్రతింపులు

వాషింగ్టన్, నవంబరు 8 :
పెయిర్‌పాక్స్ కేసులో ప్రధాన ధారతీయులు దాఖలు చేసిన దావా సంబంధంగా జారీ అయిన సమన్లు గురించి యిటలీ భారత రాయబార కార్యాలయం భారత ప్రభుత్వంలో సంప్రతిస్తున్నదని కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

విదేశాంగ వర్తకుడు లలిత్‌మాన్ ప్రధాన భారతీయుల సంఘం తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లతాలాకు రహస్య సమాచారం బయటపడిందని, యిది అమెరికన్ చట్టాలను విరుద్ధమని ఆ దరఖాస్తులో తెలిపాడు.

భారత ప్రభుత్వ విదేశీద్రవ్య నియంత్రణ అ మ లు పేరుతో యీ ఉల్లంఘన జరిగిందని, కాని ఆ నిబంధనలను అమెరికన్ చట్టాలు గుర్తింపు యివ్వలేదని వాదిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన
ఫారం . 5ఎ

